స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 143 | ఆదివారం, అక్టోబర్ 11, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 143 | SUNDAY, OCTOBAR 11, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


## రాష్ట్రపతితో భేటీ తర్వాతా.. రాహుల్ పచ్చి అబద్ధాలు చెప్పారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
రాంచందర్‌రావు మండిపాటు

2 లో..



## రేడియల్ రోడ్ టెండర్లపై రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

- రూ.3,296 కోట్ల టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- తక్కువ ధర కోట్ చేసిన సంస్థలను పక్కన పెట్టారని విమర్శ
- తనకు నచ్చిన సంస్థలకే పనులు కట్టబెట్టారని ఆరోపణ
- టెండర్లు రద్దు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

2 లో..



## శ్రీవారికి భక్తుల ఆభరణాల విరాళం

- రూ.51.55 లక్షల విలువైన బంగారు పతకం, ముత్యాల హారం సమర్పణ
- రాజస్థాన్‌కు చెందిన ఆర్తి బిందాల్ దంపతుల కానుక
- దాతలను అభినందించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- ఉత్సవమూర్తుల అలంకరణకు ఆభరణాల వినియోగం

2 లో..



# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ

- వచ్చే జూన్ వరకు నీరు, విద్యుత్ వినియోగంపై ముందస్తు ప్రణాళిక
- తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు
- విద్యుత్ కొరతను అధిగమించేందుకు పొదుపు మార్గాలు
- గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభం ఎదురయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలకు సంబంధించి ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వచ్చే జూన్ వరకు ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు సిద్ధం చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కోవిడ్ సంక్షోభం సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూడా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని సమీక్షా సమావేశంలో అధికారులకు స్పష్టం చేశారు. తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నిల్వలు, సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ అవసరాలను సమన్వయంతో పరిశీలించి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రతి చుక్క నీటిని విలువైన వనరుగా భావించి వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి వినియోగాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ రంగంలోనూ సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు కొత్త రిజర్వేషన్లు

- కమిషన్ సిఫార్సులకు ఏపీ కేబినెట్ ఆమోదం
- మేయర్ పదవులకు 35.29% కోటా ఖరారు
- సర్పంచ్ పదవులకు 27.95% రిజర్వేషన్లు
- సీట్ల పంపకాలతో 34% ప్రయోజనం కల్పిస్తామన్న ప్రభుత్వం






అమరావతి, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల ఖరారుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ చేసిన సిఫార్సులకు ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల్లో బీసీలకు ఏయే పదవుల్లో ఎంత శాతం రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై చర్చించిన మంత్రివర్గం, పదవుల వారీగా కోటాలను ఖరారు చేసినట్లు సమాచారం. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టులో ఎదురైన న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. న్యాయస్థానాల ఆదేశాలు, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేస్తూనే, స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రులు పేర్కొన్నట్లు తెలిసింది. కేబినెట్ ఆమోదించిన ప్రతిపాదనల ప్రకారం మేయర్ పదవులకు 35.29 శాతం, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు 33.02 శాతం, పట్టణ వార్డు సభ్యుల పదవులకు 32.78 శాతం బీసీ రిజర్వేషన్లు కేటాయించనున్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో సర్పంచ్ పదవులకు 27.95 శాతం, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవులకు 25.55 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నాయి. మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవులకు 24.60 శాతం చొప్పున కోటా నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవులకు 23.08 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో పదవుల స్వభావాన్ని బట్టి రిజర్వేషన్ల శాతాలను వేర్వేరుగా నిర్ణయించడం ఈ ప్రతిపాదనలో ప్రధానాంశంగా నిలిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ మిగతా 2లో..







# 'కాక్రోచ్'లపై ఉక్కుపాదం

- సీజేపీ 'చలో జంతర్‌మంతర్' మీద ఆంక్షలు
- విమానం నుంచి దిగక ముందే అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, రంకా అరెస్టు
- సంఘీభావం తెలిపిన కేజ్రీ, మమత, విజయన్, మాణిక్ సర్కార్‌లపై నిర్బంధం
- ధ్రువ్‌రాఠీ హౌస్ అరెస్ట్.. పోలీసుల అదుపులో 7 వేల మంది.. ఇంటర్నెట్ బంద్
- ఢిల్లీకొచ్చే 250 రైళ్ల రద్దు.. 45 మెట్రోస్టేషన్ల మూసివేత.. 30 వేల మంది బలగాలు
- నిరసనకారులపై ప్రైవేటు వ్యక్తుల దాడులు
- పట్టనట్లు చోద్యం చూసిన పోలీసులు
- సీజేపీ ప్లాన్ బీ.. ఉద్యమానికి అజింక్యా నేతృత్వం.. ఉద్యమం ఆగదు: అజింక్యా
- దేశంలో సూపర్ ఎమర్జెన్సీ: మమత
- నిర్బంధకాండపై ఐరాస ఆందోళన
- రేపు ఢిల్లీలో ఇండి కూటమి ప్రదర్శన: కాంగ్రెస్
- ఉద్యమకారులను విడుదల చేయకపోతే మళ్లీ నిరాహారదీక్ష: సోనమ్ వాంగ్‌చుక్
- మీ వెంటే మేం.. పోరాడండి: రాహుల్ గాంధీ

2 లో..

## ఎంఎస్‌ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్'

- సమస్యల పరిష్కారానికి నెలకోసారి 'ఎంఎస్ఎంఈ గ్రీవెన్స్ డే'
- నగరంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు
- 'ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా మేడ్ ఇన్ తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి (తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్‌లో శనివారం నిర్వహించిన 'ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం మిగతా 2లో..

## వాళ్లను ఓడించి తీరుతాం

- మోదీ, షా, భాగవత్, జ్ఞానేశ్, దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనం
- మోదీ 50 వేల మంది పోలీసులను పిలిపించినా వెనక్కి తగ్గం: రాహుల్



న్యూఢిల్లీ/చెన్నై, అక్టోబరు 10(వార్త వేదిక సూర్య):

రాజ్యాంగం మీద దాడి చేస్తున్న వ్యక్తులు, రాజ్యం ఓడిపోక తప్పని పరిస్థితులను సృష్టిస్తాయని.. విద్యార్థులు, యువత ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ తో, మోదీతో గత పదేళ్లుగా పోరాడుతున్న తనకు వారి గురించి పూర్తి అవగాహన ఉందని పేర్కొంటూ.. మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనమని చెప్పారు. విలన్లుగా మారిన వీరందరూ తమ చుట్టూ ఉన్న ప్రదేశం రోజురోజుకీ కుంచించుకుపోతున్న విషయాన్ని గుర్తిస్తున్నారని, మిగతా 2లో..



## ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తోందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్‌రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కె.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖదేల్వాల్ పాల్గొన్నారు.

## వాళ్లను ఓడించి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ పని తామే(ప్రతిపక్షాలు) చేస్తున్నామని తెలిపారు. 'మోదీ! మీకు నచ్చినట్లు చేసుకోండి. 10వేలు, 20వేలు, 50వేల మంది పోలీసులను పిలిపించండి. నాయకులందరినీ అరెస్టు చేయించండి. యువతనందరినీ అరెస్టు చేయించండి. మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గేదే లేదు. గత 10-15 ఏళ్లలో దేశానికి జరిగింది మళ్లీ ఎన్నడూ, ఎప్పటికీ జరగకుండా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరించారు. భారతదేశ యువతను చూసి తాను గర్విస్తున్నానని, వారి వెంట తామంతా ఉంటామని చెప్పారు. ఈ మేరకు శనివారం రాహుల్ ఒక వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతకుముందు ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో.. 'జ్ఞానేశ్‌కుమార్, ఈ ప్రభుత్వం వెళ్లిపోక తప్పదు. ఆ తర్వాతే ప్రజాస్వామ్యానికి మరమ్మతు పనులు మొదలవుతాయి' అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు జరుగుతున్న ఓ పెద్ద పోరాటంలో ఎన్నికల కమిషన్ వివాదం కూడా ఒక భాగమని పేర్కొన్నారు.మారుడికి తాము పూర్తి అండగా ఉంటామన్నారు.

## రాష్ట్రపతితో భేటీ తర్వాతా.. రాహుల్ పచ్చి అబద్ధాలు చెప్పారు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపాటు**

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ తర్వాత కూడా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు ఎన్. రాంచందర్‌రావు మండిపడ్డారు. 'ఓట్ చోరీకి సంబంధించి రాష్ట్రపతి ఆధారాలు అడిగారని రాహుల్‌గాంధీ స్వయంగా ప్రకటించారు. చేతిలో ఒక్క ఆధారం కూడా లేకపోవడంతో ఆయన ఇవ్వలేకపోయారు.. అయినా, ఓట్‌చోరీని రాష్ట్రపతి అంగీకరించా రంటూ రాహుల్ పచ్చి అబద్ధాలు మాట్లాడా రు. ఇది కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిద ర్శనం' అని ఆయన విమర్శించారు. శనివా రం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అను బంధ విభాగాల సమావేశంలో రాంచందర్‌రా వు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దమ్ముంటే తొలగించిన ఓటర్ల పేర్లు వెల్లడించాలని సీఎం రేవంత్‌కు, రాహుల్‌కు సవాల్ చేశారు. తెలంగాణలో ఇటీవల పూర్తయిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తోందని దుయ్యబట్టారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ, మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో ఉండకపోవచ్చని వివరించారు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం అత్యవసరమని స్పష్టం చేశారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంతవరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ డిమాండ్, సరఫరా పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడకుండా రైతులకు ముందస్తు సమాచారం అందించడం, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షపాతం, నీటి నిల్వలు, విద్యుత్ అవసరాలు, వ్యవసాయ పరిస్థితులను సంబంధిత శాఖలు సమన్వయంతో సమీక్షించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏర్పడే



పరిస్థితులను అంచనా వేసి, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన సూచనలు అందించాలి. సంక్షోభం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన చర్యలు, వాటి అమలు విధానం, అవసరమైన వనరులపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సినిమా, ప్రసార మాధ్యమాలు, కళాజాతలు, ఇతర సమాచార మార్గాల ద్వారా నీటి పొదుపు, విద్యుత్ ఆదా, వ్యవసాయంలో ముందస్తు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు పరిస్థితులపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితే సంక్షోభ తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే జూన్ వరకు నీరు, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు శాఖల వారీగా కార్యాచరణ సిద్ధం చేయడంపై అధికారులు దృష్టి సారించనున్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు కొత్త రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనకు సుప్రీంకోర్టు అంగీకారం తెలపని నేపథ్యంలో, న్యాయపరమైన పరిమితులకు లోబడి రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కమిషన్ సిఫార్సులను పరిశీలించి కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో అమలైన రిజర్వేషన్లతో పోలిస్తే ప్రస్తుత నిర్ణయం బీసీలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని మంత్రులు పేర్కొన్నట్లు తెలిసింది. అయితే, రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాతే వాటి పరిధి, అమలు విధానం స్పష్టంగా తెలియనున్నాయి. న్యాయస్థానాల తీర్పులకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వానికి కీలకంగా మారింది. చట్టబద్ధంగా అమలు చేయగల రిజర్వేషన్లతో పాటు రాజకీయ పార్టీల మధ్య సీట్ల పంపకాల ద్వారా బీసీలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. కూటమి పార్టీల మధ్య జరిగే సీట్ల సర్దుబాటులో బీసీలకు ప్రాధాన్యం ఇచ్చి, మొత్తం మీద 34 శాతం ప్రయోజనం దక్కేలా చూస్తామని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కీలకమైనందున, ఆయా పార్టీల నిర్ణయాలు బీసీల రాజకీయ భాగస్వామ్యంపై ప్రభావం చూపనున్నాయి. అయితే సీట్ల పంపకాల ప్రక్రియ, ఏ పార్టీ ఎన్ని స్థానాలు కేటాయిస్తుంది, ఏయే ప్రాంతాల్లో బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తుంది వంటి అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటనలు, పార్టీలు తీసుకునే నిర్ణయాల ఆధారంగా ఈ అంశాలపై మరింత సమాచారం వెల్లడయ్యే అవకాశం ఉంది. స్థానిక సంస్థలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించడం ద్వారా స్థానిక సమస్యలు, సామాజిక అవసరాలు పాలనా వ్యవస్థ దృష్టికి వెళ్లే అవకాశం ఉంటుంది. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన తదుపరి చర్యలు కూడా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చేపట్టాల్సి ఉంటుంది. కేబినెట్ ఆమోదించిన ప్రతిపాదనలపై అధికారిక ఉత్తర్వులు వెలువడటం, ఎన్నికల సంఘం ప్రకటించే షెడ్యూల్, న్యాయపరమైన పరిణామాలు తదుపరి ప్రక్రియను నిర్ణయించనున్నాయి. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది.

# 'కాక్రోచ్'లపై ఉక్కుపాదం

న్యూఢిల్లీ, అక్టోబరు 10 (వార్త వేదిక సూర్య): ఏకంగా 30 వేల మందికిపైగా పోలీసులు, సాయుధ బలగాల మోహరింపు, నలుగురు కూడా గుమిగూడకుండా నిషేధాజ్ఞలు, మొబైల్ ఇంటర్నెట్ సేవల నిలిపివేత, 45 మెట్రో స్టేషన్ల మూసివేత, దాదాపు 250 రైళ్ల రద్దు, రోడ్ల మీద అడుగడుగునా బారికేడ్లు, గగనతలంలో డ్రోన్లతో నిఘా, నలుగురు మాజీ సీఎంలతోపాటు ఎక్కడికక్కడ జెన్‌జీ నిరసనకారుల అరెస్టులు, గృహ నిర్బంధాలు..శనివారం దేశ రాజధాని ఢిల్లీలో పరిస్థితి ఇదీ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చలో జంతర్‌మంతర్‌కు సీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఢిల్లీని అష్టదిగ్బంధనం చేసింది. ఢిల్లీ సరిహద్దుల నుంచి నిరసన వేదిక వరకు కనీవినీ ఎరుగని రీతిలో ఆంక్షలను విధించింది. విమానాశ్రయం రన్‌వేపై నుంచి మొదలుకొని ఢిల్లీలోని గురుద్వారా ప్రాంగణం వరకు ఎక్కడికక్కడ నిరసనకారులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ముఖగుర్తింపు వ్యవస్థలు, డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టి, బహుళ అంచెల బారికేడ్లను ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులు సైతం జంతర్‌మంతర్ చేరుకోలేని విధంగా పద్మవ్యూహాన్ని రచించారు. దీంతో ఢిల్లీ ఒక సైనిక కోటగా మారిపోయింది. జంతర్‌మంతర్ ధర్నాకు పిలుపునిచ్చిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా.. శనివారం ఉదయం ముంబై నుంచి ఢిల్లీకి ఎయిరిండియా విమానంలో చేరుకోగానే.. ప్రయాణికులెవరూ విమానంలోకి దిగకముందే.. రన్‌వే మీద ఆగిన విమానంలోకి ఢిల్లీ పోలీసులు ప్రవేశించారు. వారిలో పలువురు మహిళా పోలీసులు ఉండటం విశేషం. జంతర్‌మంతర్ ధర్నాకు అనుమతి లేదని పేర్కొంటూ సీజేపీ నేతలను ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఒకే చోటికి కాకుండా వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. విమానంలో తమ అరెస్టు సందర్భంగా.. దీప్కే పోలీసులతో మాట్లాడుతూ 'మేం అరెస్టుకు సిద్ధపడే వచ్చాం' అని చెప్పారు. సీజేపీ నాయకులను నేరస్థుల్లా అదుపులోకి తీసుకుంటున్నారని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఇలా వ్యవహరించలేదని, ఇది నియంతృత్వమేనని దీప్కే ఆరోపించారు.

### నలుగురు మాజీ సీఎంల అరెస్టు

సీజేపీ ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఇండియా కూటమి అగ్రనేతలను పోలీసులు అరెస్టు చేశారు. సౌత్ అవెన్యూ బస్టాండ్ వద్ద బైఠాయించిన పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీని, ఆ పార్టీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, డోలాసేన్‌ను నిర్బంధించి ఓ బస్సులో తరలించారు. మోదీ సర్కారు తీరును మమత తూర్పారబడుతూ.. 'ఇది సూపర్ ఎమర్జెన్సీ' అని పేర్కొన్నారు. ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ తన నోటికి బ్యాండ్ ఎయిడ్ వేసుకున్నారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ నివాసాన్ని ఉదయం నుంచే పోలీసులు చుట్టుముట్టారు. నిరసనలో పాల్గొనేందుకు ఇంటి నుంచి బయటకురాగానే ఆయనను, ఆమ్‌ఆద్మీపార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేసి తరలించారు. సీపీఎం అగ్రనేతలు, మాజీ సీఎంలు విజయన్, మాణిక్ సర్కార్, ఆ పార్టీ ఎంపీ జాన్ బ్రిట్టాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ఛత్రసాల్ స్టేడియానికి తరలించారు. ప్రముఖ విశ్లేషకుడు, యూట్యూబర్ ధ్రువ్‌రాఠీని గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలోనే పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. విద్యార్థి సంఘం ఏఐఎస్ఏ నాయకురాలు నేహా బోరా, సీజేపీ న్యాయవ్యవహారాల విభాగం ఇంచార్జి రత్నాసింగ్, సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, స్వరాజ్ ఇండియా అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్, సీపీఎం ప్రధాన కార్యదర్శి బేబీ, బృందాకారత్, దీపంకర్ భట్టాచార్య తదితరులను అరెస్టు చేశారు. హనుమాన్ ఆలయం, ఆకాశ్‌వాణి భవన్, సఫ్దర్‌జంగ్ ఫ్లైఓవర్, కేరళ హౌస్ తదితర ప్రాంతాల్లో గుమిగూడిన అనేక మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తమ్మీద, 7 వేల మందికిపైగా ఆందోళనకారులను నిర్బంధించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. సీజేపీకి మద్దతుగా ముంబైలో కూడా నిరసనలు జరిగాయి. ఇక్కడ గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ సహా 600 మందికి పైగా నిరసనకారులను అరెస్టుచేశారు. పోలీసుల నిర్బంధం నుంచి తప్పించుకునేందుకు పలువురు ఆందోళనకారులు కన్నాట్‌ప్లేస్‌లోని ప్రసిద్ధ గురుద్వారా బంగ్లా సాహిబ్‌లో వెళ్లి తలదాచుకున్నారు. పోలీసులు లాఠీలు, తుపాకులతో లోపలికి చొరబడి నిరసనకారులను బయటకు ఈడ్చుకెళ్లారు. సీజేపీ ధర్నాకు సంఘీభావంగా న్యాయవాదులు సుప్రీంకోర్టు నుంచి జంతర్‌మంతర్ వైపు బయలుదేరగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా జోక్యం చేసుకుని న్యాయవాదులను విడిపించారు. సీజేపీ ధర్నా నేపథ్యంలో, జనపథ్ పరిసరాల్లో 4కిలోమీటర్ల పరిధిలో శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి24 గంటలపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. 30 వేలమందికి పైగా సాయుధ బలగాలను మోహరించారు. రోడ్లపై స్పైక్ స్ట్రిప్స్, నాలుగు అంచెల కాంక్రీట్ బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. 45 మెట్రో స్టేషన్లను పూర్తిగా మూసివేశారు. ఇతర రాష్ట్రాల నుంచి శుక్రవారం బయలుదేరి శనివారానికి న్యూఢిల్లీకి చేరుకునే సుమారు 250 రైళ్లను రద్దు చేశారు. దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ అరెస్టు కాగానే సోషల్ మీడియాలో సీజేపీ వీడియో విడుదల చేసింది. తమను పోలీసులు అరెస్టు చేస్తే.. జంతర్‌మంతర్ ఉద్యమాన్ని సీజేపీ జాతీయ సంస్థాగత ఇంచార్జ్ అజింక్యా షిండే ముందుకు తీసుకెళ్తారని దీప్కే ఈ వీడియోలో వెల్లడించారు. అనంతరం, అజింక్యా షిండే ఓ వీడియోలో మాట్లాడుతూ.. సీజేపీ ఉద్యమం కొనసాగుతుందని, ఆదివారం జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శన ఉంటుందని ప్రకటించారు. మోదీ ప్రభుత్వ భయమే తమ సగం విజయాన్ని చాటుతోందన్నారు.

### నేటిలోగా విడుదల చేయకపోతే నిరాహారదీక్ష: వాంగ్‌చుక్

పోలీసులు శనివారం నిర్బంధించిన యువ ఉద్యమకారులను ఆదివారం నాటికి విడుదల చేయకపోతే తాను మరోసారి నిరాహారదీక్షకు దిగుతానని, లేదా పాదయాత్ర ప్రారంభిస్తానని ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. 'ఢిల్లీలో జరిగే ఉద్యమం శాంతియుతంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తూ శుక్రవారం నేను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాను. కానీ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అప్రకటిత ఎమర్జెన్సీలోకి వెళ్తుందని అస్సలు ఊహించలేదు. ఎంతోమంది యువనేతలు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని సంతోషించాను.. కానీ, వారినందరినీ అరెస్టు చేశారు. వాళ్లను రేపటిలోగా విడుదల చేయపోతే నిరాహారదీక్షకు లేదా పాదయాత్రకు దిగాల్సి వస్తుంది' అని పేర్కొన్నారు.

# రవీంద్రభారతిలో అట్టహాసంగా ఎంగిలిపూల బతుకమ్మ

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు**
**మంత్రి జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ హాజరు**
**ప్రకృతిని ఆరాధించే పండుగగా బతుకమ్మకు గుర్తింపు**
**మహిళల అభివృద్ధి, రాష్ట్ర సుభిక్షతకు ఆకాంక్ష**

హైదరాబాద్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే ఈ పండుగలో భాగంగా పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి పూజించడం ఈ పండుగలో ప్రత్యేకత. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను దైవ స్వరూపంగా భావించి వేడుకలు జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయంలో విశిష్టమైన అంశం. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు కొనసాగుతాయి. ప్రతి రోజు ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చి పూజించడం, మహిళలు సామూహికంగా పాటలు పాడుతూ ఆటలు ఆడటం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. పల్లెల నుంచి పట్టణాల వరకు ప్రజలను ఒక చోట చేర్చి, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధాన్ని చాటి చెప్పే వేడుకగా బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ వేడుకల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంప్రదాయ పండుగల ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, ఐక్యతా భావానికి ప్రతీకగా నిలుస్తుంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారంతా కలిసి వేడుకల్లో పాల్గొనడం ద్వారా పరస్పర అనుబంధాలు బలపడతాయి. కష్టసుఖాలను పంచుకుంటూ సామాజిక ఐక్యతను పెంపొందించుకునే అవకాశం ఈ పండుగ కల్పిస్తుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవచ్చనే సందేశం ఈ వేడుకల్లో ప్రతిఫలించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల జీవితాల్లో సంతోషం, ఆరోగ్యం, సుభిక్షత వెల్లివిరియాలని మంత్రులు ఆకాంక్షించారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనతోపాటు అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం కుటుంబాల అభివృద్ధితోపాటు సమాజ పురోగతికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగలు మహిళల భాగస్వామ్యాన్ని చాటిచెప్పడంతోపాటు, సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ పండుగలకు ప్రాధాన్యం కల్పించడంతోపాటు, ప్రజల్లో సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించే ప్రయత్నం జరిగింది.

## రేడియల్ రోడ్ టెండర్లపై రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో రూ.3,296 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రేడియల్ రోడ్-2 ప్రాజెక్టు టెండర్ల వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు కొత్తగా నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. పనులను ప్యాకేజీలుగా విభజించి, ముందుగానే నిర్ణయించుకున్న సంస్థలకు కట్టబెట్టేలా వ్యవహరించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని, టెండర్ల ప్రక్రియలో జరిగిన పరిణామాలపై స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ తన లేఖలో డిమాండ్ చేశారు. టెండర్లను వివిధ ప్యాకేజీలుగా, చిన్నచిన్న భాగాలుగా విభజించడం వెనుక ఉద్దేశం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలా విభజించడం ద్వారా తమకు అనుకూలమైన సంస్థలకు పనులు అప్పగించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ముందుగానే నిర్ణయించుకున్న సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు ప్రక్రియను అనుకూలంగా మలిచారని విమర్శించారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజాధనంతో చేపట్టే భారీ ప్రాజెక్టుల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, ఈ టెండర్ల వ్యవహారంలో అనుమానాలకు తావిచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. తక్కువ ధరలకు టెండర్లు దాఖలు చేసిన సంస్థలను పక్కనపెట్టి, ఎక్కువ ధరలు కోట్ చేసిన సంస్థలకు పనులు అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు. అలా ఎందుకు జరిగిందో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలను చూపిస్తూ ఇతర సంస్థలను పోటీ నుంచి తప్పించి, తమకు అనుకూలమైన సంస్థలకు పనులు కట్టబెట్టే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. టెండర్లలో పాల్గొన్న సంస్థల ధరల వివరాలు, అర్హతల పరిశీలన, సాంకేతిక కారణాలతో తిరస్కరించిన ప్రతిపాదనలకు సంబంధించిన వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి టెండర్ల పత్రాలు, ప్రభుత్వ వివరణ, సంబంధిత అధికారుల స్పందన వంటి వివరాలు స్వతంత్రంగా పరిశీలించాల్సి ఉంది. ఈ వ్యవహారంలో వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కాపాడాలంటే ప్రస్తుత టెండర్లను వెంటనే రద్దు చేసి, మొత్తం ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. టెండర్లకు సంబంధించిన అన్ని పత్రాలను బహిర్గతం చేయాలని, ఏ సంస్థకు ఏ ప్రాతిపదికన పనులు కేటాయించారో వివరించాలని కోరారు. పోటీదారుల ప్రతిపాదనలను పరిశీలించిన విధానం, ధరల పోలిక, సాంకేతిక అర్హతల నిర్ణయాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ వివరాలు వెల్లడైతే టెండర్ల ప్రక్రియలో పారదర్శకతపై ఉన్న సందేహాలకు సమాధానాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాంతీయ రవాణా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టుగా ఉంది. ఇలాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో టెండర్ల కేటాయింపు, వ్యయ నియంత్రణ, నాణ్యతా ప్రమాణాలు, ప్రజాధన వినియోగంపై ప్రజలకు స్పష్టత ఉండాల్సిన అవసరం ఉంది. కేటీఆర్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, టెండర్ల ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను వెల్లడిస్తుందా అన్నది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ అంశంపై బీఆర్ఎస్ నేత ఆరోపణలు, డిమాండ్లు మాత్రమే అందుబాటులో ఉండగా, అవినీతి జరిగినట్లు నిర్ధారించే అధికారిక విచారణ నివేదిక లేదా ప్రభుత్వ స్పందన వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

## శ్రీవారికి భక్తుల ఆభరణాల విరాళం

తిరుమల, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య): తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి రాజస్థాన్‌కు చెందిన ఆర్తి బిందాల్ దంపతులు రూ.51.55 లక్షల విలువైన ఆభరణాలను విరాళంగా అందజేశారు. రత్నాలు పొదిగిన బంగారు పతకంతో పాటు ముత్యాల హారాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఈ ఆభరణాలను అందజేశారు. భక్తితో స్వామివారికి విలువైన కానుకలు సమర్పించిన దంపతులను తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. శ్రీవారి సేవలో భక్తులు భాగస్వాములు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. దాతలు సమర్పించిన ఆభరణాల్లో రత్నాలు పొదిగిన బంగారు పతకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముత్యాలతో రూపొందించిన హారాన్ని కూడా స్వామివారికి కానుకగా అందించారు. ఈ రెండు ఆభరణాల మొత్తం విలువ రూ.51.55 లక్షలుగా పేర్కొన్నారు. శ్రీవారిపై తమకున్న భక్తిని చాటుకుంటూ ఆర్తి బిందాల్ దంపతులు ఈ విరాళాన్ని అందజేశారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఆభరణాలను సమర్పించడం విశేషంగా నిలిచింది. దాతలు అందించిన ఆభరణాలను ఉత్సవమూర్తుల అలంకరణలో వినియోగించే అవకాశం ఉంది. స్వామివారి ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో సంప్రదాయబద్ధమైన అలంకరణకు విలువైన ఆభరణాలు ప్రాధాన్యం సంతరించుకుంటాయి. ఆభరణాల వినియోగంపై ఆలయ అధికారులు నిబంధనలు, సంప్రదాయాల ప్రకారం నిర్ణయం తీసుకోనున్నారు. భక్తులు సమర్పించే కానుకలను ఆలయ అవసరాలకు అనుగుణంగా వినియోగించడంపై టీటీడీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. శ్రీవారి ఆలయానికి భక్తులు బంగారం, వెండి ఆభరణాలతో పాటు వివిధ రూపాల్లో విరాళాలు అందజేస్తుంటారు. భక్తులు సమర్పించే కానుకలు స్వామివారిపై వారికున్న విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో ఆర్తి బిందాల్ దంపతులు అందించిన ఆభరణాల విరాళం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు. శ్రీవారి సేవలో భాగస్వాములైన దాతలకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అభినందనలు తెలిపారు. భక్తుల సహకారం, భాగస్వామ్యంతో ఆలయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారిపై భక్తితో కానుకలు సమర్పించిన ఆర్తి బిందాల్ దంపతులకు భక్తులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఓం నమో వేంకటేశాయ అంటూ స్వామివారి ఆశీస్సులు కోరుకుంటున్నారు.

# యాదాద్రి భువనగిరి



## హ్యాండ్ బల్ పోటీలకు ఎర్ర అంజలి ఎంపిక

గట్టుప్ప, ల్అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):




గట్టుప్పల మండలం లోని తెరటపల్లి గ్రామానికి చెందిన ఎర్ర అంజలి జాతీయ స్థాయి హ్యాండ్ బల్ పోటీలకు ఎంపికయ్యారు. మహాత్మా గాంధీ విద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ బోర్డుల ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్ బాల్ మహిళ జట్టుకు తంగడపల్లి ఎంఎంఆర్ కళాశాల విద్యార్థిని ఎర్ర అంజలి విజేతగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న దవనగేరే విశ్వవిద్యాలయంలో అంతర్ విశ్వవిద్యాలయల జరిగే పోటీల్లో మహిళ జట్టుకు అంజలి పాల్గొంటారని తెలిపారు.జాతీయ స్థాయి ఎంపిక పట్ల పలువురు అభినందించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )

పట్టణంలోని డీవీకే రోడ్డులో ఉన్న సాందీప్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దీంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకుడు గానూతుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు పాఠశాలలో పండుగలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నతనం నుంచే సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకుని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. విద్యార్థుల సృజనాత్మకత, సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయినులు, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు.

## దరఖాస్తులను పరిష్కరించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### 12న కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ప్రజానాట్యమండలి ధర్నా

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):




గ్రామీణ ప్రాంతాల్లోని కోలాట, జానపద కళాకారులతో పాటు వివిధ రంగాల కు చెందిన కళాకారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ తెలిపారు. డీపీఆర్‌లో పెం డింగ్‌లో ఉన్న కళాకారుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించి అర్హులైన వారందరికీ గుర్తింపు కార్డులు అందించాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల గ్రామీణ ప్రాంత కళాకారులు హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అష్రఫ్ అహ్మద్‌కు ప్రథమ స్థానం

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఇస్లాంపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ అష్రఫ్ అహ్మద్ ప్రథమ స్థానం సాధించారు. 95 కిలోల కేటగిరీలో పోటీపడి విజేతగా నిలిచిన ఆయన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అష్రఫ్ అహ్మద్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, ఎదుల మధుసూదన్ రెడ్డి, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ పసల శౌరయ్య, వైఎంసీఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, కార్పొరేటర్లు కార్తీక్, నాగరాజు, పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షుడు జనైత్ హష్మీతో పాటు మొహితుల్లా, సామ్యూల్ ఎలోయే, తౌషిక్ అహ్మద్, రఫీ, జలాలుద్దీన్, గోపాల్ తదితరులు అభినందించారు.

## చింత ధనుంజయ్ జన్మదిన వేడుకలు

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )



శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ధనుంజయ్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# మొక్కు వస్త్రాల టెండర్ పొడిగింపు రద్దు

### మూడేళ్ల పొడిగింపుపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

### రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మొక్కు వస్త్రాల సేకరణ లైసెన్స్‌ను మూడేళ్లపాటు పొడిగిస్తూ దేవాదాయ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకుంది. ఏడాది కాలానికి కేటాయించిన టెండర్‌ను సరైన కార ణాలు లేకుండా మూడేళ్లకు పొడిగించడం ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఉందని తెలంగాణ హైకో ర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కొత్త టెండర్‌పై పిటిషనర్ సమర్పించిన వినతిపత్రాలపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

### ఏడాది టెండర్‌కు మూడేళ్ల పొడిగింపు

2025–26 ఆర్థిక సంవత్సరానికి కొండపైన, పాతగుట్ట దేవస్థానాల్లో మొక్కు వస్త్రాల సేకరణ హక్కుల కోసం నిర్వహించిన టెండర్‌లో డి. నాగరాజు రూ.44.20 లక్షలతో పాటు జీఎస్టీకి లైసెన్స్ పొందారు. 2026 మార్చి 31తో ముగియాల్సిన టెండర్ గడువును దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం 2025 ఆగస్టు 29న జారీ చేసిన ఉత్తర్వులతో 2028 మార్చి 31 వరకు పొడిగించింది. ఈ పొడిగింపునకు సరైన కారయణాలు లేవని, ఆలేరు ఎమ్మెల్యే తేదీ లేని లేఖ ఆధారంగా నిర్ణయం తీసుకోవడం సమర్థనీయం కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి నిర్ణయాలు ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే అవకాశం ఉందని పేర్కొంది.

### రెండు వారాల్లో నిర్ణయం

లైసెన్స్ పొడిగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారంపై జస్టిస్ అనిల్ కుమార్ జుకంటి సెప్టెంబర్ 23న రిట్ పిటిషన్ నంబర్ 31484/2026లో ఉత్తర్వులు జారీ చేశారు.

### కొత్త టెండర్‌పై అధికారులదే నిర్ణయం

మొక్కు వస్త్రాల సేకరణకు కొత్త టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ పిటిషనర్ అన్నల్దాస్ వెంకటేష్ ఏప్రిల్ 14, జూన్ 28 తేదీల్లో దేవస్థానం ఈవోకు వినతిపత్రాలు సమర్పించారు. వాటిపై నిర్ణయం తీసుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. కొత్త టెండర్ జారీ చేయాలా వద్దా అనేది అధికారుల పరిధిలోని అంశమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వినతిపత్రాలను చట్ట ప్రకారం పరిశీలించి, ఉత్తర్వుల ప్రతిని అందుకున్న రెండు వారాల్లో నిర్ణయం తీసుకుని పిటిషనర్‌కు తెలియజేయాలని ఆదేశించింది.

# నాంపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

### సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి, అక్టోబర్ 10(వార్త వేదిక సూర్య):



నల్గొండ జిల్లా నాంపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి నాంపల్లి మండల పరిధిలోని పస్నూరు గ్రామంలో నల్లగొండలో జరిగే నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలో ఉన్న పంటలను పరిశీలించడం జరిగింది గుండ్ల వెంకటయ్య,దండిగా ఆంజనేయులు పొలాలు పూర్తిగా నీరు లేక పోవడంతో పగుళ్లు బట్టి మూడు ఎకరాలు నాలుగు ఎకరాలు ఎండిపోయిందని ఈ సందర్భంగా రైతుల అడిగి తెలుసుకున్నారు. నీళ్లు వచ్చి రాని కరెంటుతో పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, నాంపల్లి ని కరువు మండలం గా ప్రకటించడంతో పాటు, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు వర్షాభావం లేక సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో ఎంతో మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆయన అధికారులను కోరారు. ఎల్ నీనో పరిస్థితిలు వాతావరణం మార్పుల నేపథ్యంలో కేంద్రం మద్దతు ధర ప్రకటించిన పంటల న్నీటికి 100% మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి కోరారు.ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు 7:00 నుండి 9 గంటల మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చేది కాదన్నారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. క్రాప్ హాలిడే ప్రకటించడం పరిష్కారం కాదని, పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలో రైతులు పంటలు సాగు చేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లోపానికి నిదర్శనం అన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, ఆకారపు కాశయ్య, అందుగుల రాములు, ఆంజనేయులు, సైదులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ బాధితులకు నిక్షయ్ మిత్ర పోషకాహార కిట్లు

### లయన్స్ క్లబ్ మానస గ్లోబల్ ఆధ్వర్యంలో పంపిణీ

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )



క్షయవ్యాధి బాధితులకు అండగా నిలిచేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ మానస గ్లోబల్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలోని జిల్లా క్షయ నివారణ కేంద్రం వద్ద నిక్షయ్ మిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.75 వేల విలువైన పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రాహుల్ మాట్లాడుతూ టీబీ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటంతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. క్షయ నిర్మూలనలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ గవర్నర్ కె.వి. ప్రసాద్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కె. రవిప్రసాద్, లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సతీష్ కోడె, జిల్లా సమన్వయకర్త నిమ్మల పిచ్చయ్య, ఎం. శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకుడు దండెంపల్లి మారయ్య మృతి



### పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడారు

### ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య)

సీపీఎం సీనియర్ సభ్యుడు, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు దండెంపల్లి మారయ్య మృతి పార్టీకి, స్థానిక ప్రజలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం అనారోగ్యంతో మృతి చెందిన మారయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు, కల్లుగీత కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు ఇప్పించేందుకు మారయ్య కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం పోరాడటమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మారయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాషం, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, నాయకులు దండెంపల్లి సరోజ, అవుట రవీందర్, పనస చంద్రయ్య పాల్గొన్నారు.

### పలువురి నివాళి

మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ ఇన్‌చార్జి దండెంపల్లి పరశురాం, పాలకూరి వెంకన్న, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య, మక్కపల్లి అంజయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు షేక్ రఫీ, పజ్జూరు శంకరయ్య, రమేష్ తదితరులు మారయ్యకు నివాళులర్పించారు.

## కూటమిని గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు

### కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటం

### పల్లా దేవేందర్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్–టీఎంయూ–ఎన్ఎంయూ కూటమికి మద్దతుగా ఓటు వేసి గెలిపించిన కార్మికులకు ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా శనివారం నల్లగొండ డిపో వద్ద కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి బి. నరేందర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఎన్నో నిర్బంధాలు, ప్రలోభాలను ఎదుర్కొని నిజాయితీగా పనిచేసే సంఘాలకు కార్మికులు పట్టం కట్టారని అన్నారు. అధికార పార్టీ యూనియన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కార్మికులు వాటిని నమ్మకుండా కూటమికి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా కార్మికుల సమస్యలపై ఐక్య కూటమి అనేక పోరాటాలు నిర్వహించిందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్మికులు ఇచ్చిన తీర్పుతో కూటమిపై బాధ్యత మరింత పెరిగిందని, ఇచ్చిన హామీల అమలుకు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.ఎస్. రెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బసాని వెంకటయ్య, రీజినల్ కార్యదర్శి ఎన్.ఆర్.సి. రాజు, టి.జె. రావు, ఏ.ఎల్. స్వామి, వి.ఎస్. రెడ్డి, కె. దయాకర్, బి. శంకరమ్మ, వెంకటేశం, నరసింహ, టి.ఎస్. రెడ్డి, బి. లింగం, బి.ఎన్. రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### రీజనల్ అధ్యక్షుడు జమాల్ గౌడ్



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎంప్లాయీస్ యూనియన్ నల్లగొండ రీజనల్ అధ్యక్షుడు జమాల్ గౌడ్ తెలిపారు. రీజియన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా యూనియన్‌కు మద్దతు తెలిపి గెలిపించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల హక్కులు, వేతనాలు, పదోన్నతులు, పని పరిస్థితులు, సంక్షేమ సమస్యల పరిష్కారానికి పోరాడుతామని,ఉద్యోగులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 143
ఆదివారం
11 అక్టోబర్, 2026

# ఎన్నికల సంఘంపై బురదజల్లడం మానుకోవాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి.




**మోత్కూరు, అక్టోబర్ 10.( వార్త వేదిక సూర్య):**

ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి విమర్శించారు. శనివారం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అర్థం చేసుకోకుండా కోట్లాది ఓట్లు తొలగించారంటూ ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. గైర్హాజరైరు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన,మరణించిన వారు, ఒక్కటి కంటే ఎక్కువసార్లు నమోదైన పేర్లు వంటి అంశాలను పరిశీలించడం ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగమని వివరించారు. అయితే, ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించడానికి ముందు సంబంధిత నిబంధనలు, అర్హతలు, అభ్యంతరాల ప్రక్రియను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి పునాదినైనా ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్ పార్టీ తన వాదనలకు తగిన ఆధారాలు చూపాలని మురళీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై అభ్యంతరాలుంటే చట్టబద్ధమైన మార్గాలల్లో పరిష్కారం కోరాలే తప్ప, రాజకీయ ఆందోళనలతో సంస్థల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేయకూడదని హితవు పలికారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కాంగ్రెస్ పార్టీ గతంలోనూ అనేక అనుమానాలు వ్యక్తం చేసిందని, అయితే ఎన్నికల ఫలితాలు రాష్ట్రానికో విధంగా వస్తున్నప్పుడు తనకు అనుకూలమైన ఫలితాలను అంగీకరించి, ప్రతికూల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తే ప్రతి రాజకీయ పార్టీ తన ఆరోపణలకు ఆధారాలు చూపాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు బదులుగా రాజకీయ ఆరోపణలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. దేశ ప్రతిష్ఠ, ప్రజాస్వామ్య వ్యవస్థల గౌరవం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తెలుగు మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తూ, రాజకీయ పార్టీల ఆరోపణలను యథాతథంగా ప్రచారం చేయడంతోపాటు, వాటి వెనుక ఉన్న వాస్తవాలను, ఎన్నికల సంఘం అధికారిక వివరాలను కూడా ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజల్లో ఆందోళన కలిగించే వార్తలకంటే వాస్తవాల ఆధారంగా ప్రజలకు సమాచారం అందించడం మీడియా బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా నాయకులు నాగం సత్తిరెడ్డి, మండల నాయకులు ఆళ్ల శివప్రసాద్, ముక్కామల గణేష్, నాయకులు అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి



### పోలీస్ క్రీడాకారుల ఎంపికలు ప్రారంభించిన

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )**




5 వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్–2026 లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికల్లో భాగంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం యాదాద్రి–5 జోన్ స్థాయి క్రీడా ఎంపికలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. పోలీస్ సిబ్బందిలోని క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడమే లక్ష్యమని తెలిపారు. క్లస్టర్–డి పోటీలు నవంబర్ 3 నుంచి 5 వరకు వరంగల్‌లో, క్లస్టర్–ఇ పోటీలు నవంబర్ 25 నుంచి 28 వరకు నిజామాబాద్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికల్లో క్రీడాకారుల నైపుణ్యం, శారీరక సామర్థ్యం, ప్రదర్శన ఆధారంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడలు సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సంతోష్, హరిబాబు, శ్రీను, పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం ఐక్యంగా పోరాడాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు




**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )**

యుద్ధాలతో మానవాళికి అపార నష్టం జరుగుతోందని, ప్రపంచ శాంతి కోసం ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) జిల్లా నాలుగో మహాసభలో ఆయన మాట్లాడారు. అమెరికా సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, యుద్ధాల వల్ల ప్రాణనష్టంతోపాటు ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ఏఐపీఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్. మాట్లాడుతూ.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఘర్షణలు ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. మహాసభలో బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జి. నాగేశ్వరరావు, ప్రొఫెసర్ సమత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేయాల్సింది ఉద్యమకారులను కాదు

### ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

### జంతర్ మంతర్ లో సిపిఎం జాతీయ నాయకత్వం అక్రమ అరెస్టును నిరసిస్తూ రామన్నపేటలో సిపిఎం వినూత్న నిరసన



**రామన్నపేట అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):**

ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ, ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీతో పాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ రామన్నపేటలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేసి జైలులో వేసినట్లుగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, అరెస్టు చేసిన సీపీఐ(ఎం) జాతీయ నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు.ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ బాధ్యత వహించి రాజీనామా చేయాలని,ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయలేరని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,గాదె నరేందర్,పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, వ్యకాస మండల అధ్యక్షుడు మేడి ముకుంద,అవనగంటి నగేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, బావండ్లపల్లి సత్యం, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, నాగటి మహేష్, వేముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల పోరు

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య)**



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ ఆధ్వర్యంలో గడియారం కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కమిటీ నాయకుడు నర్రా శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పారదర్శకంగా సవరణ చేపట్టాలని, ఈ ప్రక్రియపై నిష్పాక్షిక విచారణ జరపాలని కోరారు. భవిష్యత్తులో బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ఆడిపాడిన బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్వీఎన్ డిజిటల్ హైస్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయబద్ధంగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతిని అందించడంలో విద్యాసంస్థల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండలోని రాక్స్‌హిల్స్ కాలనీ, శాఖ నంబర్ 6లో బతుకమ్మ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. మహిళలు, కాలనీవాసులు పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. దుర్గామాత ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఐతగోని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ అంజయ్య, ఉపాధ్యక్షులు ఎర్రబోతుల అంజనేయులు, సిగలంపట్ల శ్రీనివాస్, కోశాధికారి వెంకట నర్సింహాచారి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐతగోని శ్రీనివాస్, చిక్కుళ్ళ శ్రీనివాస్, నిరంజన్, కాట్రగడ్డ శంకర్, దామోదర్ రెడ్డి, చిక్కుళ్ళ శ్రవణ్, కన్నెకంటి రామకృష్ణ, విజయ్, భరత్‌కుమార్, వెంకటేష్, ఎస్. వంశీ, పి. శ్రీహరి, భాస్కర్, మధుసూదన్ రెడ్డి, రాంబాబు, దిలీప్, భార్గవ్, సాయిశేఖర్, ఎ. అంజనేయులు, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి



### సిపిఎం డిమాండ్

**వలిగొండ, అక్టోబర్ 10 (వార్తావేదిక సూర్య):**

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు, సీజేపీ లు ఇచ్చిన పిలుపులో భాగంగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేయడం కోసం బయలుదేరుతున్న సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీతో సహా జాతీయ కార్యవర్గాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగస్వామి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీ దొంగ జ్ఞానేష్ కుమార్ ను తప్పించాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అవుతున్న పట్టించుకోకుండా నియంతృత్వంగా ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం దేశ రాజధాని ఢిల్లీలోకి రైళ్లను రాకుండా రద్దు చేయడం ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులతో దాడులు చేయించడం రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్న మోడీ షా లకు ప్రజల నుండి ఓటమి తప్పదని హెచ్చరించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మోడీ షా లు తమ బుద్ధి మార్చుకొని 13 కోట్ల మంది భారతీయుల ఓట్లను తొలగించిన జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని రాజ్యాంగబద్ధంగా ఎన్నికల కమిషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,నాయకులు కొండూరు సత్తయ్య,శీలం ఇందిర, ద్యానబోయిన యాదగిరి,పైళ్ళ సత్తిరెడ్డి,ఆలకుంట్ల నరసింహ, వేముల లక్ష్మయ్య, గంగాపురం వెంకటేష్,కోరబోయిన మహేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**ఆలేరు, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఆలేరులో మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఆలేరులోని పెద్దవాగు వద్ద నిర్వహించిన వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ప్రారంభించారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు.

## బి-స్మాట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న టీచర్




**రామన్నపేట, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):**

బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి–స్మాట్) ఆధ్వర్యంలో యాదాద్రి–భువనగిరి జిల్లాలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో మదర్ తెరిసా హై స్కూల్, రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు K. అనిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. భువనగిరిలోని వివేరా హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నందుకు గాను ఆమెకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్ ఆమెను అభినందించినారు.

## ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ.

**అడ్డగూడూర్, అక్టోబర్ 10(వార్త వేదిక సూర్య)**



మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో ఎంగిలి పువ్వు బతుకమ్మను (సద్దుల బతుకమ్మ) ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాంప్రదాయ ప్రకారం ఎంగిలిపువ్వు సద్దుల బతుకమ్మ ను ఘనంగా నిర్వహిస్తారు. ఈ పండుగ రాష్ట్రంలోనే అత్యంత ముఖ్యమైన పండుగ. ఈ పండుగ రోజు ఆడవారు తెల్లవారుజామున లేచి కాలియాపూ చల్లుకొని ఇండ్లను శుభ్రపరచుకొని, తలాంటి స్నానం చేసి ఇష్ట దేవతకు పూజ చేసుకొని రకరకాల పువ్వులు తీసుకుని వచ్చి గుమ్మడి ఆకు, గుమ్మడి పువ్వులో గౌరమ్మని పెట్టి బతుకమ్మను ఎవరికి నచ్చిన తీరుగా వారు పేరుచెదరు. సాయంత్రం రంగు రంగుల చీరలు కట్టి బతుకమ్మలతో పాటలు పాడుతూ చెరువు, వాగు,కాలువల వద్ద మైదానంలోకి చేరి వెంపలి చెట్టును నాటి పసుపు, కుంకుమలు చల్లి చుట్టూ బతుకమ్మలను పెట్టి రౌండ్ గా తిరుగుతూ ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ రకరకాల కోలాట పాటలతో ఆనందంగా పాడుతూ బతుకమ్మలను నీటిలో వదులుతారు.



## యాదాద్రి భువనగిరి

# కారు బైక్ డీ తాత, మనవడికి గాయాలు



మోత్కూరు, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):

మండలంలోని అనాజీపురం గ్రామ చౌరస్తా వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కారు బైక్ ను ఢీకొట్టడంతో తాత,మనవడికి గాయాలయ్యాయి. ప్రమాదం అనంతరం కారు ఆపకుండా కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామానికి చెందిన దండ సుదర్శన్ రెడ్డి (55) హైదరాబాద్ నుంచి మోత్కూరుకు వచ్చిన తన మనవడు శ్రీయాన్స్ రెడ్డి (14)ను తీసుకొని స్వగ్రామమైన భైరవుని బండకు తన బైక్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో అనాజీ పురం చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా, తిరుమలగిరి వైపు నుంచి వేగంగా వచ్చిన టీజీ 28 బీఏ 3279 నెంబర్ గల కారు వారి బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుదర్శన్ రెడ్డికి నడుము భాగంలో, శ్రీయాన్స్ రెడ్డికి తలకు గాయాలయ్యాయి.వారిని మోత్కూరులో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం బంధువులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాజిపురం చౌరస్తాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ చౌరస్తా వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతోపాటు, ఈ ఘటనకు కారణమైన కారును గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేవు

### జిల్లా తునికలు కొలతల శాఖ అధికారి వెంకటేశ్వర్లు



మోత్కూరు, అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య):

మోత్కూరు మార్కెట్ కమిటీ పరిధిలోని ధాన్యం కాంటాల్లో తూకాలకు సంబంధించి ఎలాంటి అవకతవకలు జరగకుండా పరిశీలించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి ఏ వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన మోత్కూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో నడుస్తున్న ధాన్యం కాంటాలను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల సందర్భంగా ధాన్యం కాంటాల పనితీరును, తూకాల ఖచ్చితత్వాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలనలో భాగంగా తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు, మోసాలు లేవన్నారు. అదేవిధంగా,ఆయా ప్రాంతాల్లో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల నుంచి క్వింటాకు రూ. 2,350 చొప్పున ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం (మాయిశ్చర్) పరీక్షించకుండానే కొనుగోళ్లు చేపడుతున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. రైతులకు ధాన్యం విక్రయాల సమయంలో తూకాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా, పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చూడటమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ, దసరా సంబరాలు



### ప్రకృతికి మనిషికి ఉన్న బంధం బతుకమ్మ పండుగ

### కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

స్థానిక సాధన హైస్కూల్‌లో బతకమ్మ, దసరాసంబరాలు అంబరాన్ని అంటాయి. ఎస్ఏ–1 పరీక్షలు ముగిసిన అనంతరం యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల మధ్య సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు లంగా, ఓణీలు ధరించి అందంగా ముస్తాబయ్యారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. కరస్పాండెంట్ జిట్టా ధనాప రెడ్డి మాట్లాడుతూ పూలతో దేవతామూర్తులను పూజిస్తాము కానీ ఈ పండుగలో పూలనే శక్తి స్వరూపిణిగా పూజిస్తామన్నారు. ప్రపంచంలోనే పూలను పూజించే పండగ ఏది లేదని కేవలం బతకమ్మకే దక్కిందన్నారు. ప్రకృతికి మనిషికి మధ్య ఉన్న అనుబంధం బతుకమ్మ పండుగ అని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ పండగతో మహిళలకు ఎనలేని బంధం ఉందని ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ పండుగ వస్తుందంటే ప్రతి ఇంటి మహిళల్లో, యువతుల్లో సందడి ఏర్పడి తొమ్మిది రోజులపాటు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారన్నారు. బతుకమ్మ పండుగ వెనుక ఉన్న కథలు, పండుగ ప్రాముఖ్యత, గురించి వివరించారు. అనంతరం దసరా సంబరాలు కూడా జరుపుకున్నారు ఈ వేడుకల్లో జిట్ట సంగీత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేకు రైతులు సహకరించాలి

మోత్కూరు, అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య):



భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని భువనగిరి ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి కోరారు. శనివారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వేను ఆకస్మికంగా సందర్శించారు. ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వేను ఉదయం 8 గంటల నుండి సర్వే పనులు ప్రారంభించాలని సర్వేయర్, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. వందేళ్ల తర్వాత జరుగుతున్న భూ రీసర్వేను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి,సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్నా నిర్వహించిన సామాజికవేత్త చెరుకు శివ గౌడ్

### వెంటనే స్పందించి వలిగొండ రోడ్డు జంక్షన్ పునరుద్ధరణ చేసిన అధికారులు



చౌటుప్పల్, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డు జంక్షన్‌ను అధికారులు శనివారం తిరిగి పునరుద్ధరించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పేరుతో అధికారులు గత రెండు రోజులుగా ఈ జంక్షన్‌ను మూసివేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా దసరా పండుగ వేళ రాకపోకలు స్తంభించిపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గమనించిన ప్రముఖ సామాజికవేత్త చెరుకు శివ గౌడ్ శుక్రవారం రాత్రి జంక్షన్ వద్ద స్థానికులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.పనులను అడ్డుకుంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పండుగ పూట రాకపోకలు బంద్ చేయడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అధికారులతో వాగ్వాదానికి దిగి, తక్షణమే రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో దిగివచ్చిన అధికారులు రోడ్డుకు అడ్డంగా పోసిన మట్టి, దిబ్బలను తొలగించి శనివారం రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా చెరుకు శివ గౌడ్ మాట్లాడుతూ.. వలిగొండ జంక్షన్ రోడ్డును పునరుద్ధరించినందుకు ఎన్హెచ్ఏఐ అధికారులకు, మున్సిపల్ చైర్మన్ కు ,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు , ఫ్లైఓవర్ బ్రిడ్జి అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

మోత్కూరు, అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య);



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచే ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలో అన్ని గ్రామాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు,యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆటపాటలతో మున్సిపల్ కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాల,వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సందడిగా చేశారు. రంగురంగు పూల బతుకమ్మలతో పాఠశాల వ్యవసాయ మార్కెట్ లో పండుగ శోభను సంతరించుకుంది.ఈ వేడుకలకు స్థానిక ఎస్.ఐ.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.

## మన పండుగ

# మన పాలపిట్ట జమ్మి చెట్టు

అందాలను పంచే ప్రకృతి చిట్టమ్మ..!
మన భారతదేశానికి అందమైన ముద్దుగుమ్మ..!
మన స్వార్థపు నీడలో పచ్చని చెట్లు
కనుమరుగైపోతున్నాయి..!
పక్షుల గూళ్లు నేలరాలిపోతున్నాయి..!
దర్శనం శుభశకునంగా విజయప్రాప్తికి ప్రతీకగా నిలిచిన
పాలపిట్ట నేడు.....
చిరుగాలిలో పాట కనుమరుగై పోతోంది..!
మనం వ్యవసాయంలో రసాయనిక పురుగుమందులు
వాడడం వల్ల పాలపిట్ట కనుమరుగై పోతోంది..!
దసరా పండుగ వేళలో...
దీవెనలిచ్చే జమ్మి చెట్టుని సహితం నరికి వేస్తున్నాం..!
బంగారమంటూ ఆకులిచ్చి...
బంధాలను కలిపే చెట్టుని సహితం నరికి వేస్తున్నాం..!
దసరా పండుగ రోజున పాలపిట్టను చూడటానికి ఎగబడుతాం..!
వాటి రక్షణ మరచి పోతున్నాం..!
పక్షి రెక్కలకు ఆకాశమిద్దాం..!
వాటి గూటికి చెట్టునిద్దాం..!
పక్షులను చెట్లను కాపాడుకోవాలని కోరుకుంటూ...
ముందుస్తు



విజయదశమి శుభాకాంక్షలు
రచన: మంజుల పత్తిపాటి
చరవాణి 9347042218
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం.

# దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

### మహిళలు బతుకమ్మ ఆడేందుకు శానిటేషన్ పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటు



భువనగిరి టౌన్, అక్టోబర్ 9 (వార్త వేదిక సూర్య):

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో మహిళలు బతుకమ్మ ఆడేందుకు వీలుగా కౌన్సిలర్ బురాన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి, లైటింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బురాన్ మాట్లాడుతూ.. దసరా పండుగ ముగిసే వరకు 27వ వార్డులోని ప్రతి గల్లీలో పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించాలని, మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. పండుగ రోజుల్లో మహిళలు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పారిశుద్ధ్య, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామార్శ

### యెల్లంల సంజీవ రెడ్డి



మోటకొండూర్,(వార్త వేధిక సూర్య)

మోట కొండూరు మండలంలోని చందేపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుదిపాల బస్వారెడ్డి మరణించడంతో బస్వారెడ్డి భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వంగపల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యం, చందేపల్లి గ్రామ సర్పంచ్ బొట్ల నాగేష్ ,పిఎసిఎస్ డైరెక్టర్ బొల్లేపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొట్ల సంజీవ, నాయకులు సూదగని జయరాములు,ఆంజనేయులు, శ్రీనివాస్,కందారపు కిష్టయ్య,సూదగని శ్రీకాంత్,నవీన్, గంగరాజుమహేష్,యనాల శ్రీకాంత్, గంగరాజు వేణు, పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

# తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక

### మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ నిదర్శనం



భువనగిరి టౌన్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని బతుకమ్మ పాటలు, ఆటలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక హోమం..

### భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగిన స్వర్ణగిరి క్షేత్రం

భువనగిరి టౌన్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య):



స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో: అమావాస్యను పురస్కరించుకొని సకల దోష నివారణార్థం స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి అనుగ్రహం పొందేందుకు భక్తులు భక్తిభావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని మాడవీధుల్లో శోభాయమానంగా ఊరేగించగా, భక్తుల గోవింద నామస్మరణలు, మేళతాళాలు, మృదంగాలు, మంగళ వాయిద్యాల ధ్వనులతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. స్వామివారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. భక్తిశ్రద్ధలతో సాగిన హవనం, తిరువీధి ఉత్సవ సేవలు స్వర్ణగిరి క్షేత్రంలో భక్తి పారవశ్యాన్ని నింపాయి. స్వామివారి ఆశీస్సులు అందరికీ కలగాలని భక్తులు ప్రార్థించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENARALNEWES
ఆదివారం
11 అక్టోబర్ 2026



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనంగా బతుకమ్మ వేడుకల దృశ్యాలు









## సూర్యాపేట

## అనాజిపురంలో మేకల దొంగతనానికి యత్నం

మేకలు అరవడంతో బయటకు వచ్చిన కుటుంబ సభ్యులు

చెప్పులు వదిలి పరారైన దుండగులు



మోత్కూరు అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య):
మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో మేకలను దొంగిలించేందుకు వచ్చిన దుండగులు, కుటుంబ సభ్యులు అప్రమత్తం కావడంతో చెప్పులు అక్కడే వదిలేసి పరారైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన నోముల మల్లేష్ ఇంటి వద్ద మేకల కోసం దుండగులు వచ్చినట్లు తెలుస్తోంది. మేకలు గట్టిగా అరవడంతో మల్లేష్, ఆయన తల్లి ఐలమ్మ బయటకు వచ్చారు. ఆ సమయంలో గడ్డివాము వద్ద దాచుకున్న దుండగుల్ని ఐలమ్మ గమనించారు. దీంతో ఆమె భయభ్రాంతులకు గురై గట్టిగా కేకలు వేయడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. పారిపోయే క్రమంలో దుండగులు తమ చెప్పులను అక్కడే వదిలేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామస్థులు అప్రమత్తమయ్యారు. రాత్రివేళల్లో గుర్తుతెలియని వ్యక్తుల సంచారంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిఘా పెంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో గుర్రాల సంతోష్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుర్రాల సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జరుపుకోవాలని, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఆకాంక్షించారు. మహిళలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



మోటకొండూరు అక్టోబరు 10 ( వార్త వేధిక సూర్య)
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ ఉత్సవాలను గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.గ్రామంలోని మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ గ్రామ కూడలిలో బతుకమ్మలను ఉంచి, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు. సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళల నృత్యాలు, పాటలతో ముత్తిరెడ్డిగూడెం సందడిగా మారింది. పండుగ వాతావరణం నెలకొనడంతో గ్రామంలోని ప్రతి ఇల్లు ఆనందోత్సాహాలతో నిండిపోయింది.ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ విశిష్టతను చాటారు. అనంతరం, పూజలందుకున్న బతుకమ్మలను సమీపంలోని చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు.

## మొటిమలతో విసిగిపోయారా..

ఇంటర్ నెట్ డెస్క్, క్టోబరు 10 ( వార్త వేధిక సూర్య):



ఆయుర్వేదం ప్రకారం వేపను వినియోగిస్తే మొటిమలు పోయి ముఖానికి సహజమైన కాంతి వస్తుంది. ప్రతిరోజూ ఉదయం వేప నీటితో ముఖం కడుక్కోవడం వల్ల చర్మం అందంగా ఆరోగ్యంగా ఉంటుంది. వేప ఆకులు బ్యాక్టీరియా, ఫంగస్‌ను నాశనం చేయగలవు. అలాగే ఇవి చర్మంపై వ్యాధి కారక సూక్ష్మజీవులు పేరుకుపోకుండా నిరోధించగలవు. ఈ వేప నీటిని తయారు చేసుకునేందుకు గుప్పెడు వేప ఆకులను తీసుకుని, శుభ్రంగా కడగాలి. తరువాత వాటిని ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. అంతే వేప నీరు సిద్ధమవుతుంది. దీనితో ఫేస్‌వాష్ చేసుకుంటే మొటిమలు క్రమంగా తగ్గుతాయి. ఈ వేపనీటితో నల్ల మచ్చలూ నయమవుతాయి. వేపలో ఉండే యాంటీఆక్సిడెంట్లు (విటమిన్ సీ, విటమిన్ ఈ) చర్మాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. వీటి కారణంగా నల్ల మచ్చలు తగ్గుతాయి. వేప నీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ ఉన్నాయి. ఇవి అలర్జీలు, దురద నుంచి ఉపశమనం కలిగిస్తాయి. సున్నితమైన చర్మం ఉన్న వారు దీనిని ఉపయోగిస్తే చర్మం పొడిబారడం, ఎర్రబడడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే వాడే ముందు వేపనీటిని చేతిపైన రాసి పరీక్షించాలి. గర్భిణులు, తీవ్రమైన చర్మ సమస్యలున్న వారు దీన్ని ఉపయోగించే ముందు వైద్యుడి సలహా తీసుకోవాలి. వేప నీరు మందులకు ప్రత్యామ్నాయం కాదనే విషయం గుర్తించాలి. మీకు తీవ్రమైన చర్మ సమస్యలుంటే చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలి.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**- జిల్లా ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు.**

**- బతుకమ్మ నిమజ్జనం సమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**పెద్దపల్లి, అక్టోబర్ -10:**
**( వార్త వేదిక సూర్య )**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను పేర్చి చిన్నా,పెద్ద తేడాలేకుండా మహిళలు ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవం, ఐక్యత, కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న విడదీయలేని అనుబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వేడుకల అనంతరం గోదావరితో పాటు చెరువులు, కుంటలు, వాగుల వద్ద నిమజ్జనం చేసే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని భూపాలపల్లి కలెక్టర్ సూచించారు. నీటిలోకి లోతుగా వెళ్లకూడదని, చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతాల వద్దకు తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. భద్రతా సూచనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు .సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. నిమజ్జన ప్రాంతాలలో మున్సిపల్, పంచాయతి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.






# పెద్దపల్లి



## ఆర్టీసీ యూనియన్ ఎన్నికలలో విజయం సాధించిన నాయకుల సంబరాలు

**- టీఎంయూ సెక్రటరీ కే కే రెడ్డి**





**మంథని ప్రతినిధి, అక్టోబర్ -10, (వార్త వేదిక సూర్య):**
ఆర్టీసీ లో జరిగిన ఎన్నికల ఫలితాలలో రాష్ట్ర గుర్తింపు, రిజియన్ గుర్తింపు సాధించిన ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు శనివారం మంథని డిపో గేటు వద్ద బాణాసంచా కాల్చి,సీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంథని డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కేకే రెడ్డి మాట్లాడుతూ... కొందరు నాయకులు తెలంగాణ మజ్దూర్ యూనియన్ టిఆర్ఎస్ పార్టీకి అనుకూలమని అసత్య ప్రచారం చేస్తున్నారని,తెలంగాణ మజ్దూర్ యూనియన్ అనేది ఏ రాజకీయ పార్టీకి అనుకూలం, వ్యతిరేకం కాదు అని తెలిపారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ అనేది రాజకీయ పార్టీకి అనుకూలమని అసత్య ప్రచారం చేయవద్దని వారు కోరినారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ స్వతంత్రంగా పోటీ చేసి విజయం సాధించింది కావున ఇట్టి విషయాన్ని అందరూ గమనించగలరని మనవి చేసినారు. ఈ సమావేశంలోఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ గంధం రమేష్,తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శేఖర్, రమేష్,ఐలయ్య, సత్యం, మునీర్, దేవేందర్, లక్ష్మణ్ గ్యారేజ్ కార్మికులు కృష్ణ, శ్రీనివాస్, విజయ్, మెకానిక్ విజయ్,సలీం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి లో ఫ్లోరింగ్ పనులు

**సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి, అక్టోబర్ -10:**
**( వార్త వేదిక సూర్య )**

పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి లో రోగుల సౌకర్యార్థం సిసి రోడ్డు తరహా ఫ్లోరింగ్ పనులు పూర్తి.మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ చొరవతో స్థానిక ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల రవాణాను సులభతరం చేస్తూ ఒక కీలకమైన మౌలిక వసతి సమస్యను సూపరింటెండెంట్ పరిష్కరించారు. కాట్ విభాగం నుండి టీ -హబ్ కు,ఎక్స్-రే నిమిత్తం రోగులను వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై తీసుకువెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ దృష్టికి వచ్చింది.రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రి సిబ్బంది పడుతున్న ఈ ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే మెడికల్ సూపరింటెండెంట్ మానవీయ కోణంలో తక్షణమే స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించి, యుద్ధప్రాతిపదికన ఆ మార్గంలో సిసి రోడ్డు తరహాలో పటిష్టమైన ఫ్లోరింగ్ పనులను చేయించారు.గతంలో ఫ్లోరింగ్ సరిగ్గా లేకపోవడం వల్ల స్ట్రెచర్లు, వీల్‌చైర్ల కదలికలకు తీవ్ర అంతరాయం కలిగి, అత్యవసర సమయాల్లో రోగులను తరలించడం కష్టతరంగా మారేది. ఇప్పుడు నూతనంగా నిర్మించిన ఈ సుగమమైన ఫ్లోరింగ్ మార్గం వల్ల ఎటువంటి జాప్యం మరియు ఇబ్బంది లేకుండా రోగులను సురక్షితంగా, వేగంగా ఎక్స్-రే విభాగానికి తరలించడానికి వీలు పడుతుంది ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సౌకర్యమే తమ మొదటి ప్రాధాన్యతని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.





# పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నీరు విడుదల

**మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న**

**మంథని, అక్టోబర్ -10, ( వార్త వేదిక సూర్య ):**




వర్షాకాల పంటలను కాపాడేందుకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి శనివారం నీటిని విడుదల చేసినట్లు మంథని మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడుదుల వెంకన్న తెలిపారు. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా డీ-86, డీ-83 కాలువలతో సోమవారం వరకు పంటలకు నీరందుతుందన్నారు. పంటలు చేతికొచ్చే వరకు కృషి చేస్తామని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి విడుదలకు సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి**



**చౌటుప్పల్ అక్టోబర్ 10 వార్త వేదిక సూర్య :** ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం లక్కారంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.కాసర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి వాటి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. జనరల్ సెక్రెటరీలు, ఇప్ప వెంకటేష్, ఎర్రగుని లింగస్వామి,ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమీది మల్లేష్, సయ్యద్ వాయుద్దీన్, చెరుకు లింగస్వామి వర్కాల వెంకట్ కుమార్, , స్పోక్ పర్సన్ సామకూర యాదయ్య, సెక్రెటరీలు గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్, ఓసు శ్రీజా రాజు, మమ్మద్ ఫిరోజ్, మట్టుపల్లి యాదగిరి, మాదాని గోపాల్, దోమటి దయాకర్ రెడ్డి, బత్తుల రాజు, జక్కర్తి సుధా, పేరుపల్లి సుమతి, పాల్గొన్నారు.,

# గ్రామాభివృద్ధికి సల్మాన్ కృషి మరువలేనిది

**- సల్మాన్ ఆశయాలు-ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి**

**- గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, అక్టోబర్ -10:**
**( వార్త వేదిక సూర్య )**

మంథని నియోజకవర్గం మహదేవ్‌పూర్ గ్రామాబివృద్ధికి మాజీ ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్ చేసిన కృషి మరువలేనిదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్ పూర్ లో మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సల్మాన్‌ఖాన్ ఈనాడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని, ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని ఏనాడు ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలు చెప్పడం కాదు చేయడం ముఖ్యమని అనేక విషయాల్లో గొప్ప సందేశం ఇచ్చాడని గుర్తు చేశారు. ఈనాడు సర్పంచ్‌లకు ఉపసర్పంచ్‌లకు అనేక బేధాభిప్రాయాలు ఉంటున్న తరుణంలో మహదేవ్ పూర్ సర్పంచ్ నిర్ణయానికి ఉపసర్పంచ్‌గా సల్మాన్ కట్టుబడి పనిచేశారని ఆయన అన్నారు. నమ్మకం, ధైర్యం, ఉత్సాహం సల్మాన్‌లో కన్పించేద న్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ మంథని, మహదేవ్‌పూర్ క్రీడాకారులకు ఉపయోగపడాలన్నారు. ఈ ప్రాంత మట్టి బిడ్డలు ఏ అవకాశం వచ్చినా ఏమీ తీసిపోరని, త్రోబాల్‌లో పలిమెల మండలానికి చెందిన మట్టిబిడ్డ బంగారు పతకం సాధించిందన్నారు. ఎంతో మంది ప్రతిభ ఉన్న క్రీడాకారులు ప్రోత్సాహం లేక అవకాశాలు రాక ఆగిపోతున్నారని ఆయన వాపోయారు. ఈ ప్రాంత ంలో చదువులు, క్రీడలకు ప్రోత్సాహం అంతగా లేదని అన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ క్రీడలు, చదువులకు అన్ని రంగాలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే ఈ పోటీలు ఈ ఏడాది కాకుండా ప్రతి సంవత్సరం నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, అలాగే తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ క్రీడల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర దేశ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా నిర్వాహకులు బందు, ప్రాంత ప్రీతి లేకుండా చూడాలని, ఒకప్పుడు మంథనిలో ఇలాంటి పరిస్థితులే ఉండేవని, కానీ తాము బందు ప్రాంత ప్రీతికి వ్యతిరేకమని, వాటిని చేధిస్తూ గొప్పగా క్రీడలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ క్రీడలను గ్రామీణ క్రీడాకారులు క్రీడావైపుణ్యానికి ఉపయోగించుకుని గొప్ప క్రీడాకారులుగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.





# దేవీ నవరాత్రుల్లో శివానందలహరి

**- ప్రవచనాలు**

**- గట్టు నారాయణ గురుజీ - కర్నె హరిబాబు**

**మంథని, అక్టోబర్ -10:**
**( వార్త వేదిక సూర్య )**

శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో గల శ్రీ జానకీరామ కల్యాణ వేదికలో నేడు ఆదివారం నుంచి 19వ తేదీ వరకు శ్రీ శివానందలహరి ప్రవచనాలు నిర్వహించనున్నట్లు శ్రీ సీతారామ సేవాసదన వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురుజీ, అధ్యక్షులు కే వి ఎల్ ఎన్ హరిబాబు తెలిపారు. బ్రహ్మశ్రీ గట్టు వామనమూర్తి గుంజపాడుగు ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రవచనాలు కొనసాగుతాయని వారు తెలిపారు. శివానందలహరిలోని ఆధ్యాత్మిక సందేశాలు, భక్తి తత్వాన్ని వివరించే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవచనాలను వినాలని నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్ కోరారు. శ్రీ సీతారామ సేవా సదన్, మంథని అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి : 2, సంచిక : 143 || ఆదివారం || అక్టోబర్ 11, 2026



# మహబూబ్‌నగర్

## బతుకమ్మ, దసరా పండుగలను ఆనందంగా జరుపుకోండి

**ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ డి. జానకి**

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):




బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ డి. జానకి ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలకు సొంతూళ్లకు వెళ్లేవారు ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను భద్రపరచుకోవాలని, తలుపులు, కిటికీలకు పటిష్టమైన తాళాలు వేయాలని, ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో వెల్లడించకూడదని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సహాయం కోసం డయల్ 112, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 నంబర్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

## యువతకు ఎమ్మెల్యే జీఎంఆర్ క్రికెట్ కిట్ అందజేత

**యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

కొత్తకోట మండలం నాంచారంపేట గ్రామ యువతను క్రీడల్లో ప్రోత్సహించే లక్ష్యంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా యువకులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఈశ్వర్ ఆత్మహత్య కేసులో కీలక పరిణామం

**- వేధింపుల కేసులో ఏ 1 అరెస్ట్!**




మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోమాల్ గ్రామంలో ఈ నెల 5న ఈశ్వర్ ఆత్మహత్య చేసుకున్న కేసులో పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. ఈశ్వర్ తన భార్య, అత్తమామలు, పిడుగు సుధాకర్ వేధింపులు భరించలేక ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని ఈశ్వర్ ఒక్క వీడియోలో పేర్కొన్నారు. ఈ ఘటనపై నవాబుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ ఘటనకు సంబంధించి పోమాల్ గ్రామానికి చెందిన పిడుగు సుధాకర్ (ఏ 1)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు రాణి (ఏ 2), మల్లయ్య (ఏ 3), అంజమ్మ (ఏ 4) పరారీలో ఉన్నట్లు నవాబుపేట పోలీసులు తెలిపారు. వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే వారిని పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ ఐ నరేందర్ పేర్కొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకల దృశ్యాలు











## మైసమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

**అక్టోబర్ 11 నుంచి 20 వరకు ఉత్సవాలు**

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

నవాబుపేట మండలం కాకర్లపహాడ్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పర్వతాపూర్ మైసమ్మ దేవత ఆలయంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాలకు మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు వారికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపహాడ్ సర్పంచ్ బండెన్కి బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ టి. సంతోష్ రెడ్డి, మాజీ చైర్మన్ పాశం కృష్ణయ్య, మురగని మాధవులు, కె. వెంకటయ్య, యాదయ్య, ఎం. బాలస్వామి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ ఈఓ శ్యామ్ సుందర్ ఆచారి, ఆలయ సిబ్బంది గొర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 11న ప్రారంభమయ్యే శరన్నవరాత్రి ఉత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.





## లక్ష్మీ సమేత తిరుమలనాథ స్వామి మహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

**ఈ నెల 14 నుంచి 16 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణ మహోత్సవాలు**

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 10 (వార్తా వేదిక సూర్య):

రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామంలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ సమేత తిరుమల నాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం, గరుడ ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు కల్యాణ మహోత్సవాలకు హాజరుకావాలని పలువురు ప్రజాప్రతినిధులకు నిర్వాహకులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జనంపల్లి శశికళ, రంగారెడ్డిగూడ సర్పంచ్ రేవతి ఆనంద్‌లను కలిసి మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దొండ్లపల్లి సర్పంచ్ పండ్ల నర్సింలు, ఉప సర్పంచ్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల మంద వెంకటేష్, తాళ్లగడ్డ గిరి గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంచాల నరసింహ, ఆవులమంద గణేష్, వార్డు సభ్యులు మంచాల నరసింహ, చొక్కంపేట గ్రామ అధ్యక్షుడు కుమ్మరి శివకుమార్, రవిదాస్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సిపిఎం పార్టీ చౌటుప్పల కమిటీలు.**

చౌటుప్పల్ అక్టోబర్ 10 వార్తా వేదిక సూర్య

ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పైన, పొలిటి బ్యూరో సభ్యులపైన, జాతీయ నాయకుల పైన, ప్రజలపైన ఢిల్లీ పోలీసులు విస్తృతంగా సాగించిన అణచివేతను, అక్రమ అరెస్టులను సిపిఎం చౌటుప్పల కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం సభ్యులు తెలిపారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ వారు డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్ హైవే రోడ్డుపైన నిరసన తెలియజేశారు. ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిరసన కారుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గోశిక కరుణాకర్, గంగాదేవి సైదులు ,మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి, ఇతర ఎన్నికల సంస్కరణలకు దారితీసిన ఎస్ఐఆర్ సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు చేపట్టారని తెలిపారు. దీనికి భయపడిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఢిల్లీ నగరంలో వర్చువల్ కర్ఫ్యూ విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, ఇతర రవాణా మార్గాలను నిలిపివేయడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీనియర్ నాయకురాలు బృందా కారత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, ఎం.వి. గోవిందన్, విజయరాఘవన్, విజు కృష్ణ, అరుణ్ కుమార్, మరియం దావలె, పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్ తదితరులను జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అతిగా ప్రవర్తించి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విస్తృత ప్రజా నిరసనలకు వణికిపోతోందని ఈ చర్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి అణచివేత చర్యలు ప్రజలను వీధుల్లోకి రాకుండా, పోరాటాలు చేయకుండా ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దాని భయాన్ని, ప్రజాస్వామ్య పాలనను నిర్వహించడంలో దాని అసమర్థతను బయటపెడుతోంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని , ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ఈ అణచివేత చర్యలు అడ్డంకి కాలేవని వారు తెలిపారు.

మోడీ ఆనాడు ఇట్లర్ లెక్క ప్రవర్తిస్తున్నాడని, మరోమారు ఎమర్జెన్సీని ప్రవేశపెడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, జ్ఞానేష్ కుమార్ ను బర్తరపు చేయాలని, సర్ ప్రక్రియను ఆపివేయాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహ, బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్, యాట బాలరాజు, సప్పిడి రాఘవరెడ్డి, ఇట్టబోయన శేఖర్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# రంగారెడ్డి

# సంగారెడ్డిలో సీబీఎస్ షాపింగ్ మాల్‌లో

# దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభం



## - కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి అక్టోబర్ 10 :**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజా పాలన మరింత మెరుగ్గా కొనసాగాలని టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆకాంక్షించారు. పేద బడుగు వర్గాల తో పాటు జర్నలిస్టుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. టి యు డబ్ల్యూ జే ఐ జేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను జర్నలిస్టులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో కలిసి ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుస్తకాలు, పెన్నులు అంద జేశారు. కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఏ అండ దండా లేని పేద ప్రజలకు పెద్దదిక్కుగా ఉండాలని కోరారు. అందుకు తగిన ఆయురారోగ్యాలను భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లాలో జర్నలిస్టులకు తోడుగా ఉండాలని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని పేర్కొన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ మనస్ఫూర్తిగా స్పందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మతిన్,

సీనియర్ జర్నలిస్టు మసూద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం సభ్యులు సిద్ధిక్ అహ్మద్, ఈశ్వర్ చవాన్, లక్ష్మణ్, ఆరిఫ్, వెంకట్, దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామావత్ కిషన్‌నీ పరామర్శించిన వద్య రమేష్



**దేవరకొండ అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య ):-**

కొండ మల్లేపల్లి మండ లోని జానీగాని తండా మాజీ గ్రామ అధ్యకులు రామావత్ కిషన్ కొన్ని రోజులు క్రితం సాయంత్రం పూట పని ముగించుకొని ఇంటికి పోతున్న సమయంలో ప్రమాదం జరిగి వారి కుడి చేతి విరిగిపోవడం జరిగింది వారి స్వగ్రామం తండా లో బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు పెద్దిశెట్టి సత్యం, చానగాని శివగౌడ్, రామావత్ రమేష్ నాయక్, జాగ్రూ బావోజీ, రజినీ కాంత్, విజయ్, శంకర్, నాని, కోటేష్, చింటూ నాయక్ తదితరులు పాల్గొన్నారు








**- సినీనటి పాయల్ రాజపుత్ సందడి**

**- అదిరిపోయే ఆఫర్స్ మరియు అదిరిపోయే గిఫ్ట్స్**

**- తెలంగాణ పండుగ బతుకమ్మ అంటే నాకు చాలా ఇష్టం... అందరి తో కలిసి బతుకమ్మ ఆడిన సినీనటి పాయల్**

**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య,అక్టోబర్10:**

మెదక్ సీబీఎస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) సంగారెడ్డి లో సినీనటి పాయల్ రాజపుత్ చేతుల మీదుగా ఘనంగా దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సినీనటి పాయల్ రాజపుత్ మాట్లాడుతూ.. సంగారెడ్డి కి రావడం చాలా సంతోషంగా ఉంది సీబీఎస్ దసరా డబుల్ ధమాకా సేల్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబ వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, షూటింగ్ కాస్ట్యూమ్స్ కోసం తాను సీబీఎస్‌లోనే షాపింగ్ చేస్తానని తెలిపారు. ఇక్కడ లభించే డిజైన్లు, వెరైటీలు ప్రత్యేకంగా ఉంటాయని, అందుకే సీబీఎస్ తనకు ఎంతో ఇష్టమైన షాపింగ్ డెస్టినేషన్‌గామారిందన్నారు. సీబీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ మాట్లాడుతూ 40 ఏళ్ల అనుబంధంతో తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తోందన్నారు. తాము ప్రారంభించిన ప్రతి షోరూంకు స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. సంగారెడ్డి ప్రజల అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలను ప్రత్యేకంగా ఎంపిక చేసి షోరూంను తీర్చిదిద్దినట్లు ఇప్పుడు సంగారెడ్డి ప్రజల కోసం దసరా డబుల్ ధమాకా సేల్ తీసుకొచ్చాని తెలిపారు. అన్ని ఆదాయ వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్ దుస్తులను అందించడమే తమ లక్ష్యమన్నారు. అదే తమ విజయ రహస్యమని తెలిపారు. దసరా, దీపావళి పండుగలతో పాటు షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తగ్గింపులు, ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవం సందర్భంగా షోరూంలో భారీగా కస్టమర్లు సందడి చేశారు. ముఖ్యంగా మహిళలు ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ చీరలు, ఇతర వస్త్రాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో షోరూం అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది.



సీబీఎస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "దసరా డబుల్ ధమాకా సేల్" లో భాగంగా కస్టమర్లకు ఆకర్షణీయమైన ధరల్లో ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం



**గోపాలపురంలో జూట్ బ్యాగుల పంపిణీ**

**తుర్కపల్లి 10 (వార్త వేదిక సూర్య ):**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనే లక్ష్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు, ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశైలం, వి డి స్ చైర్మన్ రామగిరి శేఖర్, బాల వికాస్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె. రమేష్, డీఏ కేసరి కృష్ణతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్లాస్టిక్ సంచుల వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, ఇతర పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

మన గ్రామం -- మన బాధ్యత

ప్లాస్టిక్ రహిత గోపాలపురం సాధన ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం, వ్యాపారి, యువత, మహిళలు, విద్యార్థులు




కలిసికట్టుగా ముందడుగు వేసి ప్లాస్టిక్ సంచులను నిరాకరించాలని సూచించారు. ప్రజలందరి భాగస్వామ్యంతో గోపాలపురాన్ని పరిశుభ్రమైన, పర్యావరణహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.



## పబ్లిక్ గార్డెన్‌లో తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు పబ్లిక్ గార్డెన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. రకరకాల అందమైన పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో మహిళలు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పండుగ శోభను చాటారు. ?పబ్లిక్ గార్డెన్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ సంబరాలు జరిపారు . ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డీపీఓ యుగేందర్ రెడ్డి, సీఓ విజయేందర్, రేణుకతో పాటు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి, శక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నవరాత్రి ఉత్సవాలు

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, అక్టోబర్ 10(వార్త వేదిక సూర్య)**



నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని బిఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమ్మ వారి పూజలతో మనసుకు ప్రశాంతత, కుటుంబాలకు శుభం, సమాజానికి ఐక్యత చేకూరుతాయని విశ్వసిస్తున్నారు. ఈ పవిత్రమైన రోజుల్లో ప్రతి ఒక్కరూ భక్తిభావంతో అమ్మవారిని ఆరాధిస్తూ సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# దసరాకి ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త

**ఇంట్లో ఉన్న బంగారం నగదును తమ వెంట తీసుకెళ్లాలి.. లేదంటే లాకర్లో భద్రపరుచుకోవాలి.**

**ఎవరైనా అనుమాదాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి.**

**బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి**



**బాలానగర్, అక్టోబర్ 10 (వార్త వేదిక సూర్య) :**

దసరా పండుగ కోసమని చాలా మంది ప్రజలు నగరాలు, పట్టణాలు విడిచి స్వగ్రామాలకు వెళ్తుంటారు. ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతున్నారు. ఇటీవలి కాలంలో తాళం వేసిన ఇండ్లే టార్గెట్ చేసి నగరంలో పలుచోట్ల చోరీలకు పాల్పడుతున్నారు. విలువైన వస్తువులు, నగదు దోచుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో పండగకు సొంతూర్లకు వెళ్లే ప్రజలకు బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కొన్ని సూచనలు, జాగ్రత్తలు జారీ చేశారు. దొంగల బారిన పడకుండా వీటిని తప్పని సరిగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు ఏసీపీ నరేష్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఊరికి వెళ్లినపుడు తప్పనిసరిగా సమీప పోలీస్ స్టేషన్లలో సమాచారం అందించాలని, దీని వల్ల పెట్రోలింగ్ పోలీసులు సంబంధిత నివాస గృహాలపై ప్రత్యేక నిఘా పెడుతారని స్పష్టం చేశారు. అలాగే ఇరుగు పొరుగుకు కూడా సమాచారం ఇవ్వాలని, మీ ఇంటికి సంబంధించి ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే మాకు తెలియజేయాలని విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు ఎక్కువ బంగారం, డబ్బు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో పెట్టుకోవాలని, బీరువాలో విలువైన వస్తువులుంటే వాటి తాళాలు ఇంట్లో పెట్టకుండా వెంట తీసుకెళ్లాలని చెప్పారు. మీరు ఊరు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని, నేరగాళ్లు తెలుసుకుని, మీ ఇల్లు ఖాళీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, తాళం బయటికి కనిపించకుండా డోర్ కర్టెన్ వేయాలని, ఇంట్లో, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానితులపై నిఘా ఉంచాలని, అలాంటి వారి గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలపైనా అలర్ట్‌గా ఉండాలని, పండగ పేరిట వచ్చే ఆన్‌లైన ఆఫర్ల లింకులతో మోసపోవద్దని, బ్లూ కలర్ లింకులు అస్సలు ఓపెన్ చేయవద్దని, లాటరీ తగిలిందని, తక్కువ ధరకు గిఫ్ట్ వచ్చిందని వచ్చే మెస్సేజ్‌ను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకున్నట్టయితే వెంటనే 1930కి ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. అత్యవసర సహాయం కోసం జాతీయ హెల్ప్‌లైన్ 112, 100కు కాల్ చేయాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని, పండుగను ఆనందోత్సాహంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి సూచించారు.

## ఐమాక్స్ లైట్లు అండ్ రిపేర్ చేస్తున్న కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్

**దేవరకొండ అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య):-**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న హైమాస్ట్ లైట్లు ఓవర్ లోడ్ తో బ్లాస్ట్ కావడం వలన వైరింగ్ పూర్తిగా కాలిపోయింది. సందర్భంగా సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో రాత్రివేళ సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వెంటనే స్పందించిన కొండమల్లేపల్లి సర్పంచ్ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి వెంటనే స్పందించి డివైడర్ మధ్యలో ఉన్న హై మస్ట్ లైట్లుకు శనివారం రోజు నూతన వైరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా - వెంకటయ్య వార్డు మెంబర్ పర్వతం కొండల్ తదితరులు పాల్గొన్నారు






# డిండి మండలం ఖానాపురంలో దళిత మహిళపై దాడి చేసిన అగ్రకులానీ కి చెందిన వ్యక్తిని అరెస్టు చేయాలి

దేవరకొండ అక్టోబర్ 10 ( వార్త వేదిక సూర్య):-

26 సెప్టెంబర్ 2026 రోజున జరిగిన ఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి (డిండి) మండలం ఖానాపురం గ్రామంలో అగ్రకుల రెడ్డి పురుష అహంకార దొరణితో పై చాచికంతో దళిత మాదిగ మహిళపై కర్రతో దాడి చేసి భాషలాడుతూ జాతిని అవహేళనగా మాట్లాడుతూ దాడి చేసిన అలుగుబెల్లి సతీష్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపాలని దేవరకొండ డి.ఎస్.పి గారిని దళిత సంఘాల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది దేవరకొండ నియోజకవర్గంలో దళితులు దళిత మహిళలపై జరుగుతున్న దాడులను హరికట్టాలని దేవరకొండ డిఎస్పీ గారిని దళిత సంఘాల నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దళితులకు దళిత మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా తీవ్ర పరిణామాలు చట్టపరంగా ఎదుర్కొంటారని వారు పేర్కొన్నారు దళితులు ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యలో ఉపాధిలో వ్యాపారంలో రాజకీయాల్లో ఉద్యోగాల్లో ముందుకు రాణించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పొట్ట మురళి కంబాలపల్లి వెంకటయ్య ధర్మపురం శ్రీను పొట్టేపాక మురళీకృష్ణ అంకూరి నరసింహ ఎర్ర ఆంజనేయులు అందుగుల సైదులు కొమ్ము ఉదయ్ తరి గోవర్ధన్ అంకూరి మల్లేష్ తాటికొండ వెంకటనారాయణ కొండల్ చాట్ల ప్రశాంత్ కామేపల్లి సైదులు వి ఆర్ కె రాజు వెంకటయ్య కొండపల్లి కిరణ్ కామేపల్లి మధు కామేపల్లి సైదులు కామేపల్లి మల్లేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌లో భాగంగా నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్‌కు అపూర్వ స్పందన

**- జిల్లా వ్యాప్తంగా 1,485 మంది అభ్యర్థులు హాజరు**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి:



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రాతిక్ జైన్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు అందించనున్న ఉచిత కోచింగ్‌లో భాగంగా ఈరోజు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసింది.పోలీసు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ఉత్సాహంతో సిద్ధమవుతున్న అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, జిల్లా వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలలో సంగారెడ్డి: 765, అందోల్: 265, జహీరాబాద్: 455 మొత్తం 1,485 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, పోలీసు ఉద్యోగాలకు అవసరమైన శారీరక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.అర్హులైన అభ్యర్థులకు పోలీసు ఉద్యోగాల సాధనలో తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించడమే ఈ ఉచిత కోచింగ్ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిన ఆదర్శ కాలనీ ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**-రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్పు.. ఆటపాటలతో మహిళల సందడి**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, ప్రకృతిపై ప్రేమను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా సందడి చేశారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఆనందోత్సాహాలతో పాల్గొని సంప్రదాయాలను చాటిచెప్పారు.అనంతరం వెంకన్నగుట్టలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కోనేరులో బతుకమ్మలను నిమజ్జనం చేసి భక్తిశ్రద్ధలతో వేడుకలను ముగించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా

# జాల మల్లేష్ యాదవ్

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సుతో నియామకం**



చౌటుప్పల్: అక్టోంబర్ 10 ( వార్త వేదిక సూర్య )

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆరెగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు. డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన నియామకాన్ని ఖరారు చేశారు.

చౌటుప్పల్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాజకీయాల్లో అనుభవం సంపాదించిన జాల మల్లేష్ యాదవ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అహర్నిశలు శ్రమించారు. ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మండల రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించేలా ప్రధాన కార్యదర్శి పదవికి సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు డీసీసీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆయనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

ఈ సందర్భంగా జాల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

తన నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, డీసీసీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్యకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అమావాస్య రోజు అన్నదానం

చౌటుప్పల్ అక్టోబర్ 10: వార్త వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో బస్టాండ్ వద్ద ఈరోజు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంచెట్టి చంద్రశేఖర్ గుప్తా చేతులమీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు రామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ చౌటుప్పల్ లో ఆర్యవైశ్యులందరూ కలిసి పేదలకు ప్రతి అమావాస్య రోజున బస్టాండ్ వద్ద పేదలకు ఉచితంగా అన్నదానం చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో తడకమళ్ళ శ్రీనివాస్ కామిశెట్టి భాస్కర్ గుప్తా నీల రమేష్ గుప్తా ఇదంతా సీతారాములు సింగరికొండ శ్రీను నీళ్ల సత్యనారాయణ నీల వెంకన్న వీరమల్ల సూర్యనారాయణ ఇదుపుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





జగిత్యాల అక్టోబర్ 10 వార్త వేదిక సూర్య

జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి టోర్నమెంట్ మరియు సెలక్షన్స్--2026--27 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అండర్--14, అండర్--17 బాలబాలికల బాక్సింగ్, తైక్వాండో,కరాటే పోటీలకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను శనివారం అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు.

సమయం అందరికీ సమానంగా ఉంటుంది అని దాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ఉత్తమ ఫలితాలు పొందుతారని అన్నారు.

తెలంగాణ క్రీడాకారిణిలు ఆసియా క్రీడల్లో పాల్గొని పతాకాలు సాధించి ఒలంపిక్స్ కు అర్హత సాధించారని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్ ప్రశాంత్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,టెక్నికల్ శ్రీను బాబు కరాటే చైర్మన్ లింగయ్య కరాటే ప్రధాన కార్యదర్శి అరుముల్ల పవన్ ना+ఖీ కార్యదర్శి చక్రధర్ రావు నల్ల నవీన్ సంతోష్ సంపత్ గోదావరిఖానీ శ్రీనివాస్ నాయకులు చందా పృథ్వీ ,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చే గువేరా ఆశయాల సాధనకు విద్యార్థి, యువత ఉద్యమాలు ముందుకు సాగాలి



**డి వై ఎఫ్ వై పట్టణ కార్యదర్శి మొరిగాడి పృథ్వీ**

**ఎస్.ఎఫ్. ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్**

ఆలేరు అక్టోబర్ 10 వార్తావేదిక సూర్య

ఆలేరు: చే గువేరా వర్ధంతి సందర్భంగా శనివారం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చే గువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చే గువేరా ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తి కోసం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవకారుడని అన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులకు, యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చే గువేరా ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ మాజీ జిల్లా నాయకులు వడ్డెమాను విప్లవ్, పట్టణ నాయకులు ఎక్కల్ దేవి భాస్కర్ ,మొరిగాడి మహావీర్ ఎస్ఎఫ్ఐ నాయకులు మామిడాల సంపత్, కర్రె విజయ్,అందే సురేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# పుప్పలగూడ హాల్మార్క్ ఎంపీరియన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :



పుప్పలగూడలోని హాల్మార్క్ ఎంపీరియన్ గేటెడ్ కమ్యూనిటీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని, పాటలు పాడుతూ ఆటలాడుతూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తరారి మల్లేశ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, రామకృష్ణారెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వరిష్కరించాలి

**టియూడబ్ల్యుజే రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీ సభ్యులు రాంవల్లి సంతోష్ కుమార్ చారి**

**నూతనంగాటియూడబ్ల్యుజే నియోజకవర్గ ఎన్నికలు**

మొయినాబాద్ సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య)



టియూడబ్ల్యుజే, ఐజేయూ చేవెళ్ల నియోజకవర్గంలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికల్లో మొయినాబాద్ మండలానికి చెందిన రాంవల్లి సంతోష్ కుమార్ చారి రంగారెడ్డి జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ మెంబర్గా, బాకారం గ్రామానికి చెందిన కొండకళ్ల శ్రీకాంత్ జనరల్ సెక్రటరీగా, అమావూర్ గ్రామానికి చెందిన సామ వామన్రెడ్డి జాయింట్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను టియూడబ్ల్యుజే, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి కొంవల్లి శ్రీకాంత్రెడ్డి, జిల్లా అధ్యక్షులు సలీం పాషా రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీశైలం లు నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు అన్ని విధాలుగా కృషి చేయాలని పేర్కొన్నారు. నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బాధ్యతను అవ్వగించడంతో పాటు తోటి జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్నా చేదోడువాదోడుగావెంటుండి కృషి చేస్తామన్నారు.

# బీబీనగర్ పట్టణంలో వాడవాడల ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందడి

బీబీనగర్, అక్టోబర్ 11(వార్తా వేదిక సూర్య)





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పట్టణంలో శనివారం వాడవాడల ఎంగిలిపూల బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఏకైక బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు తీరు ఒక పూలతో బతుకమ్మను పేర్చి ఎంగిలిపూల బతుకమ్మతో సాగే ఈ పండుగ తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మగౌరవానికి అద్దం పట్టే సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక మన బతుకమ్మ పండుగ ఇంటిల్లిపాది బతుకమ్మను సంబరంగా జరుపుకునే పకృతి పండుగ బతుకమ్మ పండుగను మన తెలంగాణలోని జరుపుకుంటారు. బీబీనగర్ మండల జడ్పిటిసి ఎంపీపీ మాజీ గోలి ప్రణీత పింగళి రెడ్డి మాట్లాడుతూ మన మండలంలోని ఆడపడుచులు గ్రామ గ్రామాన ఈ ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఎంతో ఉత్సాహంతో తొమ్మిది రోజులు సాగే పూల వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుకుంటూ బీబీనగర్ మండల గ్రామ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 143
ఆదివారం
11 అక్టోబర్ 2026



# పెళ్లిపై సుప్రీత ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్ నటి సురేఖ వాణి కుమార్తె సుప్రీత నాయుడు తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, పెళ్లి గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. యాంకర్ వర్ష నిర్వహిస్తున్న ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. తన రిలేషన్‌షిప్ స్టేటస్‌తో పాటు పెళ్లిపై తన అభిప్రాయాలను వెల్లడించినట్లు సమాచారం.

మంచి అబ్బాయి దొరకడం లేదట!

తాను ప్రస్తుతం ఒంటరిగానే ఉన్నానని చెప్పిన సుప్రీత.. ఒక్కోసారి ఒంటరి జీవితం బోర్‌గా అనిపిస్తోందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. తనకు సరైన వ్యక్తి దొరకడం లేదని, ఓ మంచి అబ్బాయిని చూసి త్వరగా పెళ్లి చేయాలని తల్లిని అడిగినట్లు చెప్పిందట. దీంతో సుప్రీత చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

పెళ్లిపై తల్లి ఆందోళన

తన పెళ్లి విషయంలో తల్లి సురేఖ వాణి అంతగా ఆసక్తి చూపడం లేదని సుప్రీత చెప్పినట్లు సమాచారం. ప్రస్తుత కాలంలో వివాహాల తర్వాత ఎదురవుతున్న సమస్యలు, విడిపోవడం వంటి పరిణామాలపై తన తల్లికి ఆందోళన ఉందని ఆమె వివరించిందట. అయితే తనకు మాత్రం పెళ్లి విషయంలో అలాంటి భయాలు లేవని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని సుప్రీత చెప్పినట్లు తెలుస్తోంది.

భర్తను కంట్రోల్‌లో ఉంచుకుంటానంటూ..

పెళ్లి తర్వాత తన భర్తను తన అదుపులోనే ఉంచుకుంటానంటూ సుప్రీత సరదాగా చేసిన వ్యాఖ్యలు కార్యక్రమంలో నవ్వులు పూయించినట్లు సమాచారం. మరోవైపు, సురేఖ వాణితో కలిసి సుప్రీత చేసే ఫొటోషూట్లు, రీల్స్ తరచూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంటాయి. తల్లిలాగే సుప్రీతకు కూడా మంచి అభిమానగణం ఉంది.

బుల్లితెరపై గుర్తింపు కోసం..

కవర్ పాటలు, లఘు చిత్రాల ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన సుప్రీత.. ప్రస్తుతం బుల్లితెరపై కూడా గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. సినీ నేపథ్యం ఉన్నప్పటికీ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. తాజాగా పెళ్లిపై ఆమె చేసిన వ్యాఖ్యలతో సుప్రీత వివాహం ఎప్పుడు జరుగుతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# చిన్ననాటి ప్రేమ జ్ఞాపకాన్ని పంచుకున్న అనుష్క

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి అనుష్క శెట్టి.. వ్యక్తిగత విషయాలను మాత్రం ఎప్పుడూ గోప్యంగానే ఉంచుతుంటారు. అయితే, ఆమె చిన్ననాటి ప్రేమ జ్ఞాపకానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరో తరగతిలో చదువుతున్నప్పుడు ఓ అబ్బాయి తనకు ప్రేమప్రపోజల్ చేసిన సంఘటనను అనుష్క ఓ సందర్భంలో పంచుకున్నట్లు సమాచారం.

**'ఐ లవ్ యు' అంటే తెలియక.. :** చిన్నతనంలో ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే, అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, ఆ మాటకు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పినట్లు తెలుస్తోంది. ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారట. ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే ఎంతో సరదాగా, మధురమైన జ్ఞాపకంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**వ్యక్తిగత జీవితంపై ఆసక్తి :** అనుష్క వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో ఎప్పటినుంచో ఉంది. ముఖ్యంగా ఆమె పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు, ఎవరిని వివాహం చేసుకుంటారనే ప్రశ్నలు తరచూ వినిపిస్తుంటాయి. ఓ పాన్ ఇండియా హీరోతో ఆమెకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు ఊహాగానాలు వచ్చినప్పటికీ, వారిద్దరూ మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలున్నాయి. అయితే తన వ్యక్తిగత విషయాలపై అనుష్క సాధారణంగా ఎక్కువగా మాట్లాడేందుకు ఇష్టపడరు.

**యోగా శిక్షకురాలి నుంచి స్టార్ హీరోయిన్‌గా.. :** సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో నాగార్జున కథానాయకుడిగా నటించిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత గ్లామర్ పాత్రల నుంచి నటనకు ప్రాధాన్యమున్న విభిన్నమైన పాత్రల వరకు ఎన్నో ప్రయోగాలు చేశారు. 'అరుంధతి', 'రుద్రమదేవి', 'బాహుబలి', 'భాగమతి' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించారు. వెండితెరపై తనదైన ముద్ర వేసిన అనుష్క.. వ్యక్తిగత జీవితాన్ని మాత్రం ప్రైవేట్‌గా ఉంచుకోవడం విశేషం.



# స్టార్‌డమ్‌కు దూరంగా ఆయేషా టకియా

నాగార్జున సరసన 'సూపర్', సల్మాన్ ఖాన్‌తో కలిసి 'వాంటెడ్' చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరైన అందాల నటి ఆయేషా టకియా గుర్తుందా? ఒకప్పుడు తన అందం, అభినయంతో అభిమానులను ఆకట్టుకున్న ఆమె.. కెరీర్ మంచి స్థాయిలో ఉన్నప్పుడే సినిమాలకు దూరమయ్యారు. వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యమిస్తూ వెండితెరకు దూరంగా ఉంటున్న ఆయేషా ప్రస్తుత జీవితం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

ప్రకటనలతో మొదలైన ప్రస్థానం

చిన్న వయసులోనే మోడలింగ్‌తో కెరీర్



ప్రారంభించిన ఆయేషా టకియా.. షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన 'ఐ యామ్ ఎ కంప్లాన్ గర్ల్' ప్రకటనతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఫల్గుణి పాఠక్ ఆలపించిన 'మేరీ చునర్ ఉడ్ ఉడ్ జాయే' సంగీత వీడియోతో యువతలో మంచి క్రేజ్ సంపాదించారు. 2004లో 'టార్జాన్: ది వండర్ కార్'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టి, తొలి చిత్రంతోనే ఉత్తమ నూతన నటిగా ఫిలింఫేర్ అవార్డును అందుకున్నారు.

ఆ తర్వాత 'సోచా నా థా', 'డోర్' వంటి చిత్రాల్లో నటనతో మెప్పించారు. ప్రభుదేవా దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ సరసన నటించిన 'వాంటెడ్' ఆమె కెరీర్‌లో కీలక చిత్రంగా నిలిచింది. వరుస అవకాశాలతో బిజీగా ఉన్న సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించారు.

**22 ఏళ్లకే వివాహం**

2009 మార్చి 1న, 22 ఏళ్ల వయసులో వ్యాపారవేత్త ఫర్హాన్ అజ్మీని ఆయేషా వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమై కుటుంబ జీవితానికి ప్రాధాన్యమిచ్చారు. 2013లో ఈ దంపతులకు కుమారుడు మైకేల్ జన్మించాడు. కుటుంబంతో సమయం గడపడంతో పాటు, జంతు సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపైనా ఆమె ఆసక్తి చూపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్

2017లో ఆయేషా ముఖంలో మార్పులు కనిపిస్తున్నాయంటూ కొన్ని ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారంటూ పలువురు వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రచారంపై ఆయేషా స్పందిస్తూ, కొన్ని ఫొటోలను మార్ఫింగ్ చేశారని పేర్కొన్నట్లు అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటనతో ఆమె మరోసారి వార్తల్లో నిలిచారు.

**కుటుంబానికే ప్రాధాన్యం**

ఆ తర్వాత ఆయేషా టకియా సినిమాలకు దూరంగానే ఉంటూ, వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా బహిరంగంగా పంచుకోవడం తగ్గించారు. సామాజిక మాధ్యమాల్లోనూ ఆమె చురుకుదనం పరిమితంగానే కనిపిస్తోంది. ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఈ నటి.. ఇప్పుడు కుటుంబ జీవితానికి ప్రాధాన్యమిస్తూ ప్రశాంతంగా గడుపుతున్నట్లు తెలుస్తోంది. స్టార్‌డమ్ ఉన్నప్పటికీ వ్యక్తిగత జీవితాన్ని ఎంచుకున్న నటీమణుల జాబితాలో ఆయేషా టకియా పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది.

# ట్రోలింగ్‌పై కత్రినా ఘాటు వ్యాఖ్యలు

సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతికూల వ్యాఖ్యలకు భయపడితే జీవితంలో ముందుకు సాగలేమని బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ అన్నారు. ఆన్‌లైన్ విమర్శలు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకుండా చూసుకోవాలని సూచించారు. లండన్‌లో తన సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

ప్రసవానంతరం బాడీ షేమింగ్

కుమారుడి జననం తర్వాత ఇటీవల బహిరంగ కార్యక్రమంలో కనిపించిన కత్రినా కైఫ్ శరీరాకృతిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె స్పందించినట్లు తెలుస్తోంది. ప్రతి ఒక్కరి వ్యాఖ్యలను పట్టించుకుంటూ పోతే, మన కోసం మనం నిర్ణయాలు తీసుకోలేమని ఆమె అభిప్రాయపడ్డారు.

విమర్శలకు భయపడకూడదు

సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి విమర్శకు స్పందిస్తూ ఉంటే భయంతో ముందడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుందని కత్రినా పేర్కొన్నారు. కొన్నిసార్లు ప్రపంచం మనల్ని ప్రశంసిస్తుందని, మరికొన్నిసార్లు మనకు మనమే ధైర్యం చెప్పుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇతరుల అభిప్రాయాల కంటే మన ఆత్మవిశ్వాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

తల్లిగా కొత్త ప్రయాణం

గతేడాది నవంబరులో కత్రినా ఓ మగబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో ఆమెపై బాడీ షేమింగ్ వ్యాఖ్యలు వచ్చాయి. ప్రసవం తర్వాత మహిళల శరీరంలో సహజంగా చోటుచేసుకునే మార్పులపై విమర్శలు చేయడం తగదనే చర్చ కూడా ఈ ఘటనతో మొదలైంది. వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చినా, ఇతరుల వ్యాఖ్యలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న కత్రినా సందేశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# నవ్వుల సందడి చేసిన 'కామ్రేడ్ కళ్యాణ్'



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో శ్రీవిష్ణు తాజాగా 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. 'సామజవరగమన', 'స్వాగ్' వంటి చిత్రాల తర్వాత ఆయన నటించిన ఈ సినిమాకు జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహించారు. మహిమ నంబియార్ కథానాయికగా నటించగా, సత్య కీలక పాత్రలో కనిపించారు. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు నవ్వించిందో సమీక్షలో చూద్దాం.

కథేంటి?

1990లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాడుగుల గ్రామం నక్సల్స్ ప్రభావంతో అట్టుడుకుతుంటుంది. అక్కడ ఓ సినిమా థియేటర్‌ను లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు కళ్యాణ్ (శ్రీవిష్ణు). అదే గ్రామానికి వచ్చిన ఒరియా యువతి సితార దేవి (మహిమ నంబియార్)తో అతను ప్రేమలో పడతాడు. అయితే సితార ఓ పెద్ద సమస్యలో చిక్కుకుని అక్కడికి వచ్చిందని తెలుసుకుంటాడు. ఆమెను ఆ సమస్య నుంచి బయటపడేయడానికి కళ్యాణ్ అనుకోకుండా నక్సలైట్ వేషం ఎత్తాల్సి వస్తుంది. దీంతో పోలీసులకు, నక్సల్స్‌కు మధ్య చిక్కుకుంటాడు. అసలు సితార సమస్య ఏమిటి? కళ్యాణ్ ఆ ఉచ్చు నుంచి ఎలా బయటపడ్డాడు? అన్నది తెరపై చూడాలి.

కామెడీనే ప్రధాన బలం

నక్సలిజం వంటి సున్నితమైన అంశాన్ని ఎంచుకున్నప్పటికీ, దర్శకుడు ఈ కథను ప్రధానంగా వినోదాత్మకంగా మలిచారు. హీరో అనుకోకుండా నక్సలైట్ వేషంలోకి వెళ్లి పోలీసులకు, నక్సల్స్‌కు మధ్య ఇరుక్కునే అంశం నవ్వులు పంచుతుంది. భాను, నందు అందించిన సంభాషణలు, శ్రీవిష్ణు--సత్య మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

అయితే నక్సలిజం నేపథ్యాన్ని మరింత బలంగా చూపించి ఉంటే కథకు అదనపు లోతు వచ్చేది. కొన్ని చోట్ల కథనం నెమ్మదించినా, కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయి. లాజిక్ కంటే వినోదానికి ప్రాధాన్యమిచ్చి చూస్తే సినిమా సరదాగా సాగుతుంది.

నటీనటుల ప్రదర్శన

శ్రీవిష్ణు తనకు అలవాటైన కామెడీ శైలిలో మరోసారి ఆకట్టుకున్నారు. చమత్కారమైన సంభాషణలు, తనపై తానే వేసుకునే సెటైర్లతో నవ్వులు పంచారు. సత్య తనదైన కామెడీ టైమింగ్‌తో సినిమాకు ప్రధాన బలంగా నిలిచారు. ముఖ్యంగా ప్రేమలేఖ సన్నివేశం, అడవిలో ఎదురయ్యే పరిస్థితులు వినోదాన్ని అందిస్తాయి. మహిమ నంబియార్ తన పాత్రకు న్యాయం చేశారు. వెన్నెల కిషోర్ కొద్దిసేపే కనిపించినా తనదైన శైలిలో అలరించారు. సాయిచంద్, శత్రు, సుదర్శన్ తమ పాత్రలకు తగిన న్యాయం చేశారు.

సాంకేతిక విభాగం ఎలా ఉంది?

సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం సినిమాకు మంచి రూపాన్ని తీసుకొచ్చింది. పల్లెటూరి వాతావరణం, అడవి దృశ్యాలను సహజంగా చూపించారు. విజయ్ బుల్గానిన్ సంగీతం ఫర్వాలేదనిపిస్తుంది. నేపథ్య సంగీతం కామెడీ సన్నివేశాలకు తోడ్పడింది. నిర్మాణ విలువలు కూడా బాగున్నాయి.

చివరిగా..

లాజిక్‌లను పక్కనపెట్టి సరదాగా నవ్వుకోవాలనుకునే ప్రేక్షకులకు 'కామ్రేడ్ కళ్యాణ్' ఓ వినోదాత్మక ఎంపిక. శ్రీవిష్ణు, సత్యల కామెడీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ. కథలోని సీరియస్ అంశాలను మరింత బలంగా చూపించి ఉంటే సినిమా ఇంకా మెరుగ్గా ఉండేది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and Printed at **SURYA DIGITAL PRINTERS,** H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:-TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com